వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 19 మార్చి 2025

## రాజ్యసభలో ఎథిక్స్ కమిటీ సభ్యునిగా ఎంపి మేడా రఘునాథరెడ్డి

### ఉపరాష్ట్రపతి తో భేటీ



రాజంపేట అర్బన్ మార్చి 18 ప్రభాతవార్త

రాజ్యసభలో ఎథిక్స్ కమిటీ సభ్యునిగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాజ్యసభ సభ్యులు మేడా రఘునాథరెడ్డిని నియమిస్తూ ఉపరాష్ట్రపతి ఉత్తర్వులు జారీ చేశారు. ఉత్తర్వులు అందుకున్న మేడా రఘునాథరెడ్డి మంగళవారం ఉపరాష్ట్రపతి జగదీష్ ధన్కర్ ను మర్యాదపూర్వం కలిశారు. ఎథిక్స్ కమిటీలో సభ్యునిగా తమ పార్టీ తరఫున తనకు అవకాశం కల్పించినందుకు ఉపరాష్ట్రపతికి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే ఉపరాష్ట్రపతి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మేడా రఘునాథరెడ్డి ఖివార్తఖితో మాట్లాడుతూ పెద్దల సభ అంటే ఎంతో గౌరవంగా చూస్తారని పేర్కొన్నారు. అలాంటి సభలో విలువలతో ,నిర్మాణాత్మకంగా వ్యవహరించాలన్న రాజ్యాంగబద్ధ ఆశయాలను తూచా తప్పకుండా పాటించి, విలువలకు కట్టుబడి పనిచేస్తానన్నారు.




# అధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా ఒంటిమిట్ట పుణ్యక్షేత్రం

చెరువులో బోటింగ్ ఏర్పాటు

టూరిజం సర్క్యూట్ కూడా...



మాట్లాడుతున్న మంత్రి కందుల దుర్గేష్



ఒంటిమిట్ట రామాలయం ఏరియల్ వ్యూ

రాజంపేట అర్బన్ మార్చి 18 ప్రభాతవార్త

రాష్ట్రంలో ప్రముఖ దేవాలయమైన ఒంటిమిట్ట రామాలయాన్ని అధ్యాత్మిక పర్యాటకం (టెంపుల్ టూరిజం) పరిధిలోకి తీసుకువచ్చే ప్రతిపాదన ఉందని, త్వరలోనే ఒంటిమిట్ట పుణ్యక్షేత్రాన్ని అధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ స్పష్టం చేశారు. మంగళవారం ఒంటిమిట్టలో అధ్యాత్మిక పర్యాటకం పై సభ్యులు వి.రామచంద్రారెడ్డి అడిగిన ప్రశ్నకు శాసనమండలిలో మంది సమాధానం ఇచ్చారు. ఒంటిమిట్ట చెరువులో బోటింగ్ ఏర్పాటు చేయనున్నామన్నారు. దేవుని కడప, పుష్పగిరి, బ్రహ్మంగారి మఠం, ఒంటిమిట్ట, గండి, యాగంటి, నందవరం, మహానంది దేవాలయాలను కలుపుతూ టూరిజం సర్క్యూట్ ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్రంలో ప్రముఖ దేవాలయమైన ఒంటిమిట్ట రామాలయాన్ని అధ్యాత్మిక పర్యాటకం (టెంపుల్ టూరిజం) పరిధిలోకి తీసుకువచ్చే ప్రతిపాదన ఉందని, త్వరలోనే ఒంటిమిట్ట పుణ్యక్షేత్రాన్ని అధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామన్నారు. టెంపుల్ టూరిజం క్రింద ఒంటిమిట్ట సీతారామ స్వామి దేవాలయాన్ని పూర్తిస్థాయిలో ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనను కూటమి ప్రభుత్వం చేస్తుందన్నారు. ఆ దేవాలయం క్రింద చుట్టు ప్రక్కల ఉన్న దేవుని గడప లక్ష్మీ వెంకటేశ్వర స్వామి టెంపుల్, పుష్పగిరి చెన్నకేశవ స్వామి టెంపుల్, బ్రహ్మంగారి మఠం, ఒంటిమిట్ట కోదండరామాలయం టెంపుల్, గండి శ్రీ వీరాంజనేయ స్వామి టెంపుల్, యాగంటి ఉమామహేశ్వర స్వామి టెంపుల్, నందవరం చౌడేశ్వరి మఠం, మహానందీశ్వర స్వామి టెంపుల్ లను కలుపుతూ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా మార్చాలన్న ఆలోచనను చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఒంటిమిట్ట సీతారామ స్వామి వారి దేవాలయం తిరుపతి తిరుపతి దేవస్థానం ఆధీనంలో నడుస్తోందని తెలిపారు. ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చిన పాలసీ ద్వారా ఆధ్యాత్మిక టూరిజంకు కొన్ని టెంపుల్స్ ని, ఎకో టూరిజం, అడ్వెంచర్ టూరిజం, వెల్ నెస్ టూరిజం ఇలా వివిధ రకాల టూరిజం లతో పాటు విభిన్న సర్క్యూట్ లను ఏర్పాటు చేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. ప్రస్తుతం ఒంటిమిట్ట, ఆయా ప్రాంతాలకు వచ్చే పర్యాటకులు లేదా భక్తులు ఉదయం వచ్చి సాయంత్రానికి తిరిగి వెళ్లిపోతున్నారని, ఈ క్రమంలో అక్కడికి వచ్చే పర్యాటకులను లేదా భక్తులను రెండు మూడు రోజులు ఉంచాల్సిన అవసరం ఉందని మంత్రి అభిప్రాయపడ్డారు. ఇదే సమయంలో ఆ చుట్టు పక్కల ప్రదేశాలను సర్క్యూట్ గా తయారు చేసి ఆ ప్రాంతాలకు ప్రత్యేక బస్సుల్ని, టూరిజం ప్యాకేజీని ఏర్పాటు చేస్తే బాగుంటుందని ఆలోచిస్తున్నామన్నారు. ఒంటిమిట్ట చెరువును పూర్తిస్థాయిలో ఆధునికీరించి చెరువులోకి నీరు వచ్చే విధంగా చేస్తున్నామని, అంతేగాక ఆ చెరువులో బోటింగ్ కూడా ఏర్పాటు చేయాలని భావిస్తున్నామన్నారు. ఆ చుట్టు ప్రక్కల ఉన్న ఇతర దేవాలయాలను కలుపుకొని సర్క్యూట్ తయారుచేస్తే పర్యాటకులు రెండు మూడు రోజులు ఉండేందుకు అవకాశం ఉంటుందని, అలా ఉండాలంటే అక్కడ రిసార్ట్స్ లు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాల్సి ఉంటుందన్నారు.గడిచిన ఐదేళ్లలో ఒంటిమిట్ట సమీపంలోని హరిత రిసార్ట్స్ నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రి దుర్గేష్ తెలిపారు. ప్రస్తుతం అక్కడ హరిత రిసార్ట్స్ లో కేవలం 4 గదులు మాత్రమే ఉన్నాయని, వాటిని శుభ్రపరిచి, వాటి సంఖ్యను పెంపొందించి మరిన్ని సౌకర్యవంతమైన రూమ్స్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. పరిశుభ్రత, భక్తుల సౌకర్యాల విషయంలో నాడు తీసుకున్న నిర్ణయాల వల్ల గడిచిన ఐదారేళ్లుగా ఒంటిమిట్ట క్షేత్రం అలక్ష్యానికి గురైందని విమర్శించారు. క్యూ ఆర్ కోడ్ తో ఇంటిగ్రేట్ చేసి మల్టీ లాంగ్వేజ్ యాక్టివిటీని ఏర్పాటు చేయాలని, అక్కడికి వచ్చిన వారు పూర్తిస్థాయిలో తెలుగు, ఇంగ్లీష్, హిందీ, తమిళం కూడా స్థల ప్రాశస్తం గురించి తెలియజేయాలన్న ఆలోచన చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రసాద్ స్కీం ద్వారా రాష్ట్రంలో టెంపుల్స్ డెవలప్ మెంట్ కి అవకాశం ఉందని మంత్రి దుర్గేష్ అన్నారు. ఈ మధ్యనే రాష్ట్ర పర్యాటకాభివృద్ధి విషయమై కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ను ఢిల్లీలో కలిసి చర్చించానని గుర్తుచేశారు. రాష్ట్రంలో చాలా టూరిజం ప్రాజెక్టులకు ప్రతిపాదనలు రూపొందించామని, తమ ప్రతిపాదనలకు కేంద్రమంత్రి సూత్రప్రాయంగా అంగీకరించారని, రాబోయే రోజుల్లో ఆంధ్రప్రదేశ్ పర్యాటకాభివృద్ధికి మంచి అవకాశాలు కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని తమతో అన్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ఏప్రిల్ తర్వాత ఒంటిమిట్ట క్షేత్రంపై పూర్తిస్థాయిలో దృష్టిసారించి అధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కూటమి ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని ఈ సందర్భంగా శాసనమండలిలో మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.




## కటౌట్ పైనుంచి జారిపడిన వ్యక్తి... తీవ్ర గాయాలు రిమ్స్ కు తరలింపు

ఒంటిమిట్ట మార్చి 18 ప్రభాతవార్త

ఒంటిమిట్ట శ్రీ కోదండ రామస్వామి బ్రహ్మోత్సవాల పనుల్లో భాగంగా కటౌట్ కడుతుండగా ఒక వ్యక్తి జారి కింద పడడంతో తీవ్ర గాయాలు అయ్యాయి పుల్లయ్య అనే వ్యక్తి కటౌట్ కడుతుండగా జారి కిందపడి పోయాడు 20 అడుగుల ఎత్తులో కటౌట్ కడుతుండగా కళ్ళు తిరిగి కిందపడిపోయాడు వయస్సు పైబడిన వ్యక్తిని కటౌట్ నిర్మించడానికి గుత్తేదారుడు ఎలా పంపిం చారని పలువురు వాపోతున్నారు ఇతనికి ప్రాణాపాయం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని ప్రజలు తెలిపారు గుత్తేదారుని తప్పిదముగా భావించి అతనిపై చర్యలు తీసుకోవాలని బాధ్యత కుటుంబానికి నష్టపరిహారం అందించాలని ప్రజాసంఘాల వారు కోరారు






# చారిత్రక ఆలయాలు, హస్తకళ పరిశ్రమలపై అధ్యయనం



**కడప కార్పొరేషన్ మార్చి 18 ప్రభాతవార్త:**
డా. వైఎస్సార్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం, కడప, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చారిత్రక ఆలయాలు, హస్తకళ పరిశ్రమలపై ఒక ముఖ్యమైన పరిశోధన ప్రాజెక్టు ప్రారంభించింది. ఈ పరిశోధన ప్రాజెక్ట్ విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ విశ్వనాధ కుమార్, రిజిస్ట్రార్ డాక్టర్ రాజేశ్వర కుమార్ రెడ్డి, చిత్రకళ విభాగ సమన్వయకర్త భరున్ మండల్, అధ్యాపకులు వై.బి. మనోహరరావు, ఇ. సుజాత, పరమ్ శివం ల ఆధ్వర్యంలో నిర్వహించబడుతోంది. ఈ పరిశోధనలో ప్రకాశం జిల్లాలోని భైరవకోణ ఆలయ సముదాయం, నెల్లూరు జిల్లాలోని ఉదయగిరి రంగనాయక స్వామి ఆలయం, శ్రీ వీర రామేంద్ర స్వామి ఆలయం, పోలేరమ్మ ఆలయం, కడప జిల్లాలోని వనిపెంట హస్తకళ పరిశ్రమలు ఉన్నాయి. భైరవకోణ ఆలయ సముదాయం, 7వ లేదా 8వ శతాబ్దానికి చెందినదిగా భావించబడుతుంది. ఈ ఆలయాలు పల్లవుల నిర్మాణ శైలికి దగ్గరగా ఉండటం వల్ల పరిశోధకులు, కళాకారులకు ఆసక్తికరంగా మారింది. ఉదయగిరి రంగనాయక స్వామి ఆలయం, గజపతుల కాలంలో నిర్మించారు. ఈ ఆలయం మిర్ జుమ్లా దండయాత్ర సమయంలో తీవ్రంగా దెబ్బతిన్నది. శ్రీ వీర రామేంద్ర స్వామి ఆలయం, పోలేరమ్మ ఆలయం భక్తుల ఆధ్యాత్మిక కేంద్రాలుగా ప్రసిద్ధి చెందాయి. వనిపెంట హస్తకళ పరిశ్రమ, పిత్తల శిల్పాలు, ఆలయ విగ్రహాల తయారీలో ప్రసిద్ధి చెందింది. ఈ పరిశ్రమ అభివృద్ధి, స్థానిక కళాకారుల నైపుణ్యాన్ని పరిశోధకులు విశ్లేషించారు. విశ్వవిద్యాలయం యొక్క ఈ పరిశోధన ప్రాజెక్ట్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చారిత్రక ఆలయాలు మరియు హస్తకళ పరిశ్రమలను పరిరక్షించి ప్రోత్సహించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రయత్నం ద్వారా భవిష్యత్ తరాలకు మన సంస్కృతి మరియు వారసత్వాన్ని అందించడానికి ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వం కూడా చారిత్రక ఆలయాల పునరుద్ధరణ మరియు హస్తకళ పరిశ్రమల ప్రోత్సాహానికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తోంది. ఈ పరిశోధన ప్రాజెక్ట్ ద్వారా రాష్ట్రంలోని చారిత్రక మరియు సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించడానికి విశ్వవిద్యాలయం కృషి చేస్తోంది.

# సాదాసీదాగా ముగిసిన ఉపాధి సామాజిక తనిఖీ

**ముగింపు సభపై ఆసక్తి చూపని రైతులు, కూలీలు... రూ.40 వేల రికవరీకి ఆదేశించిన డ్వామా పీడీ వెంకటరత్నం**

**పీలేరు, మార్చి 18 ప్రభాతవార్త :**
2023,25 ఆర్థిక సంవత్సరంలో పీలేరు మండలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా జరిగిన పనుల పరిశీలనకు మంగళవారం జరిగిన సామాజిక తనిఖీ బహిరంగ సభ సాదాసీదాగా ముగిసింది. గత ఏడాదిలో అత్యధికంగా వైసీపీ నేతలు, కార్యకర్తలు పనులు చేసుకోవడం, వాటిని క్షేత్రస్థాయిలో అమలు చేసిన సిబ్బంది ప్రస్తుతం విధుల్లో లేకపోవడం, బహిరంగ సభకు హాజరై తమ అభ్యంతరాలు తెలిపేందుకు రైతులు, కూలీలు ఆసక్తి చూపక పోవడంతో తనిఖీ సభ ప్రశాంతంగా ముగిసింది. డ్వామా పీడీ వెంకటరత్నం ఆధ్వర్యంలో జరిగిన సభలో 01.04.2023 నుంచి 31.03.2024 వరకు పీలేరు మండలంలోని 15 గ్రామ పంచాయతీలలో ఉపాధి నిధుల ద్వారా ఉపాది, పంచాయతీరాజ్, హౌసింగ్, సర్వ శిక్ష అభియాన్ శాఖల ద్వారా ద్వారా 3721 పనులు జరిగాయని అధికారులు తెలిపారు. వాటి కోసం 8,54,83,705లు ఖర్చు చేయగా అందులో వేతనాల ద్వారా రూ.5,75,53,958లు, మెటీరియల్ కాంపోనెంట్స్ కోసం రూ.2,79,29,747లు వినియోగించినట్లు పీడీ తెలియజేశారు. ఆ పనులను 28.02.2025 నుంచి 15.03.2025 వరకు సామాజిక తనిఖీ బృంద సభ్యులు క్షేత్రస్థాయిలో పరిశీలించారని ఆయన తెలిపారు.

**ఆసక్తి చూపని రైతులు, హాజరు కాని మాజీ ఉద్యోగులు:**
2023,24 ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనులు కావడంతో అవన్నీ ఆయా గ్రామాల్లోని వైసీపీ నేతల కనుసన్నల్లో జరిగాయి. ప్రభుత్వం మారిన నేపథ్యంలో తాము బహిరంగ సభకు వెళితే అనవసరంగా అధికార పార్టీ నేతల కళ్ల ల్లో పడతామని ముందు జాగ్రత్తతో వైసీపీ నాయకులెవరూ బహిరంగ సభకు హాజరు కాలేదు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత చాలా మంది ఫీల్డ్ అసిస్టెంట్లను తొలగించడంతో ఆ సమయంలో పనిచేసిన ఉద్యోగులు మంగళవారం జరిగిన సభకు గైర్హాజరయ్యారు. దీంతో చేసేది లేక అధికారులు ఉన్న సిబ్బందితో విచారణను మమ అనిపించి నామమాత్రపు జరిమానాలు, రికవరీలతో సామాజిక త నిఖీ బహిరంగ సభను ముగించారు. అంతే కాకుండా ప్రస్తుతం ఉన్న సిబ్బంది, సామాజిక తనిఖీ బృందాలు అప్పట్లో పనులు చేసిన వారి వద్ద మామూళ్ల వసూలు చేశారనే వదంతులు కూడా మంగళవారం వినిపించాయి. మామూళ్లు ఇచ్చేశాం కనుక ఆ తిప్పలేవో అధికారులే పడతారులే అన్న ధైర్యంతోనూ వైసీపీ నాయకులు, రైతులు, కూలీలు సభకు హాజరు కాలేనది గుసగుసలు వినిపించాయి.


సమావేశంలో మాట్లాడుతున్న ధ్వామ పిడి వెంకటరత్నం

## హర్షం వ్యక్తం చేసిన ప్రజలు



**పోరుమామిళ్ల రూరల్, మార్చి 18ప్రభాతవార్త:**
మండలంలోని బలిజకోట వీధిలో రెండు ఆవులు అనారోగ్యంతో చనిపోయాయి. ఈ విషయం మేజర్ పంచాయతి సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు దృష్టి కి చేరగా అయన వెంటనే స్పందించి రెండు ఆవులకు దహన సంస్కారాలు నిర్వహించి మానవత్వం చాటుకున్నారు. అయన చేసిన ఈ గొప్ప పనికి ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## కుట్టుమిషన్ శిక్షణ కొరకు దరఖాస్తులు చేసుకోండి

**ముస్సిపల్ కమిషనర్ మల్లికార్జున**

**ప్రొద్దుటూరు మార్చి 18 ప్రభాతవార్త**
ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని మహిళలు కుట్టు మిషన్ శిక్షణ కొరకు దరఖాస్తు చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున విజ్ఞప్తి చేశారు. ఈ సందర్బంగా మంగళవారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. 2024,25 సంవత్సరములో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని బి.సి. కార్పొరేషన్, కాపు కార్పొరేషన్, ఇబిసి, కమ్మ, రెడ్డి, ఆర్యవైశ్య, క్షత్రియ మరియు బ్రాహ్మణ కార్పొరేషన్లకు సంబంధించిన మహిళా లబ్దిదారులకు బి.సి. కార్పొరేషన్, కడప వారి ద్వారా కుట్టు మిషన్ శిక్షణ కొరకు దరఖాస్తు AP-OBMMS ద్వారా వారి పేరును Online లో నమోదు చేసుకొనుటకు తేది. 22.03.2025 వరకు అవకాశం కల్పించబడినదని తెలిపారు. ఎంపిక కాబడిన లబ్దిదారులకు శిక్షణ అనంతరం 75 పైగా హాజరు కలిగిన వారికి సర్టిఫికేట్ మరియు ఉచితముగా కుట్టు మిషన్ అందజేయబడునన్నారు. 18 నుండి 50 సం++ల మధ్య వయసు గల వారు అర్హులు అన్నారు. తెల్ల రేషన్ కార్డు, ఆదాయ, కుల ధృవీకరణ పత్రములు మరియు ఆధార్ కార్డు తప్పనిసరిగా కలిగి ఉండాలన్నారు. ఒక కుటుంబము యొక్క తెల్ల రేషన్ కార్డు నందు ఒక్కరు మాత్రమే లబ్ది పొందుటకు అర్హులన్నారు. శిక్షణ కొరకు నమోదు చేసుకొనేటప్పుడు దిగువ తెలిపిన కాల వ్యవధిలో ఏదైనా ఒక సమయమును లబ్ధిదారు ఎంపిక చేసుకొనవచ్చును. రోజుకు ఎనిమిది గంటల చొప్పున 45 రోజులు, రోజుకు 6 గంటలకు చొప్పున 60 రోజులు, రోజుకు నాలుగు గంటలకు చొప్పున 90 రోజులు శిక్షణ ఉంటుందన్నారు. పై తెలిపిన విధంగా అర్హతలున్న వారు http://apobmms.apcfss.in/ వెబ్ సైట్ (ఆన్లైన్) నందు తేది. 22.03.2025లోగా సంబంధిత సచివాలయం నందు వారి పేర్లను నమోదు చేసుకొనవలసినదిగా తెలిపారు.

## గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం.

**ఏప్రిల్ 20 లోపు ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలి.**

**మైదుకూరు, మార్చి 18, ప్రభాతవార్త:**
అసంపూర్తిగా ఉన్న గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం బీసీ, ఎస్సీలకు 50వేల రూపాయలు ఎస్టీలకు 75000 రూపాయలు ఏప్రిల్ 20 లోపు ఇండ్ల నిర్మాణము పూర్తి చేసుకున్న వారికి అదనపు ఆర్థిక సహాయం. 2019, 24 మధ్య కాలములో ఇండ్లు మంజూరు అయి అసంపూర్తిగాయున్న బీసీ, ఎస్సీ మరియు ఎస్టి లబ్ధిదారులకు అదనముగా ఆర్థిక సహాయం అందజేయున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు జారీ చేసియున్నది. మైదుకూరు మండలం నందు 135 ఇండ్లు గుణాద్రి దశలో 105 ఇండ్లు గోడలు దశలో 39 ఇండ్లు కాంక్రీట్ పూర్తి అయిన దశలో ఉన్నాయని లబ్ధిదారులు అందరూ ప్రభుత్వం వారు ఇచ్చిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఏప్రిల్ 20 లోపు ఇంటి నిర్మాణము పూర్తిచేసుకునే లబ్ధిదారులకు మాత్రమే ప్రభుత్వం అందిస్తున్నటువంటి ఆర్థిక సహాయం అందుతుంది. కావున ఈ అవకాశాన్ని లబ్ధిదారులు ఉపయోగించు కోవాలని ఎంపీడీవో కె.వి శ్రీధర్ నాయుడు, హౌసింగ్ ఏఈ రాజేష్, తెలియజేశారు.

## 24న ఆరాధన మహోత్సవము

**బ్రహ్మంగారిమఠం మార్చి 18 ప్రభాతవార్త:**
జగద్గురు శ్రీమద్విరాట్ పోతులూరు శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి వారి మఠం నందు త్రికాలజ్ఞాని భూత భవిష్యత్తు వర్తమాన కాలజ్ఞానాన్ని రచించిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ధర్మపత్ని శ్రీమతి గోవిందమాంబ 24 వ తేదీ ఆరాధన మహోత్సవాలు అత్యంత వైభవంగా జరగనున్నట్లు ఫిట్ పర్సన్ శంకర్ బాలాజీ తెలిపారు.

**హత్యకు గురైన రామకృష్ణ కుటుంబానికి**

## లక్ష రూపాయలు ఆర్థిక సహాయం



**మదనపల్లి, మార్చి 18 ప్రభాతవార్త**
పుంగనూరు మండలం చంద్రమాకులపల్లి పంచాయతీ, కృష్ణాపురం కు చెందిన టిడిపి కార్యకర్త రామకృష్ణ హత్యకు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. హత్యకు బలైన రామకృష్ణ కుటుంబానికి టిడిపి యువ నాయకులు మంగళవారం ఆర్వీటి బాబు లక్ష రూపాయలు విరాళంగా ఇచ్చారు. రామకృష్ణ కుటుంబ సభ్యులను తెలుగుదేశం పార్టీ నాయకులు నివాళులు అర్పిస్తున్నారు. ఇందులో భాగంగా రామకృష్ణ కుమారులు శివ శంకర్, సురేష్ కు దొమ్మలపాటి నగేష్ బాబు( ఆర్ వి టి బాబు ) చేయూతనిస్తూ లక్ష రూపాయలు ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. మంగళవారం మధ్యాహ్నం కృష్ణాపురంలోని రామకృష్ణ కుటుంబ సభ్యులు, ఇతని కుమారులు శివశంకర్, సురేష్ లకు ఆర్వీటి బాబు అనుచరులు, నాయకులు వీరి కుటుంబానికి అండగా ఉంటామని నగేష్ బాబు హామీ ఇచ్చారు. తాను రామకృష్ణ దశదిన కార్యక్రమంలో పాల్గొంటానని తెలిపారు. వీరి కుటుంబ సభ్యులకు హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకుడు అమర్నాథ్, రత్న, హరి, రంగయ్య, రాజశేఖర్, నారాయణ స్వామి, సోమశేఖర్ మంజుల, వాసు, నారాయణస్వామి పలువురు పాల్గొన్నారు

## డీఎస్పీని కలసిన దేవాదాయ శాఖ అధికారులు

**చాపాడు. మార్చి 18. ప్రభాతవార్త.**



మైదుకూరు సబ్ డివిజన్ పోలీస్ అధికారి కార్యాలయంలో మంగళవారం దేవాదాయ శాఖ అధికారులు డి.ఎస్.పి రాజేంద్ర ప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా శాలువా పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవదాయ శాఖ సహాయ కమిషనర్ మల్లికార్జున ప్రసాద్, అల్లాడు పల్లి వీరభద్ర స్వామి దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే శ్రీనివాసులు. ఇన్స్పెక్టర్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

**అప్పుల బాధ తాళలేక**

## ఉరేసుకొని వ్యక్తి ఆత్మహత్య

**సిద్దవటం, మార్చి 18, ప్రభాతవార్త:**



మండలంలోని మాచుపల్లి గ్రామ పంచాయతీ తురకపల్లిలో నివాసం ఉంటున్న ఎలకూరి చంద్రశేఖర్‌రెడ్డి(36) అప్పుల బాధ తాళలేక మద్యం సేవించి మంగళవారం చీరతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. ఎలకూరి చంద్రశేఖర్‌రెడ్డి సొంత గ్రామం చాముండేశ్వరీపేట అయితే సుమారు 6 సంవత్సరాల నుంచి తురకపల్లిలో తోట నాగార్జునకు చెందిన శ్రీ వెంగమాంబ బ్రిక్స్ ఇండస్ట్రీ యజమాని వద్ద వాచ్‌మెన్, డ్రైవర్‌గా వివిధ పనులను చేసుకునేవాడన్నారు. కడపకు చెందిన షేక్ షబానా ముందు భర్త వదిలేయడంతో ఇతను వివాహం చేసుకున్నాడు. ప్రస్తుతం ఇతను ఇతని భార్య షేక్ షబానా ఆమె ముందు భర్త కుమారుడు మస్తాన్ వలీలు తురకపల్లిలో నివసిస్తున్నారన్నారు. మృతుడు యజమాని వద్ద రూ.2లక్షలు అప్పు తీసుకున్నాడు. అతని వద్దనే కూలి పనులు చేసుకుంటున్నాడన్నారు. అప్పుల బాధలు భరించలేక పక్కన ఉన్న ఖాళీ నివాస గృహంలోని బాత్‌రూంలో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుని భార్య గమనించి చుట్టుపక్కల వారితో కిందికి దించారు. విషయం తెలుసుకున్న మృతుని తల్లి బోరున విలపించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఇన్‌ఛార్జి ఎస్సై శివ ప్రసాద్ తెలిపారు.

## సోలార్ భూ నిర్వాసితులకు 2013 ప్రకారం నష్టపరిహారం ఇవ్వాలి

**- సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు**



**గాలివీడు, మార్చి 18(ప్రభాతవార్త):**
సోలార్ భూ నిర్వాసితులకు 2013 ప్రకారం నష్టపరిహారం అందివ్వాలని సీపీఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు పేర్కొన్నారు. గాలివీడు మండలం తూముకుంట గ్రామ పంచాయతీలో దిగువమూలపల్లెలో రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 60 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని వీరికి 40 సంవత్సరాల నుండి సాగులో ఉన్న భూమి సోలార్ ప్రాజెక్టు పేరుతో భూములు తీసుకోవడానికి ప్రభుత్వం సిద్ధ పడిందన్నారు. వీరికి 2013 భూసేకరణ చట్ట ప్రకారం నష్ట పరిహారం చెల్లించిన తర్వాతే భూములు తీసుకోవాలన్నారు. భూనిర్వాసితులకు నష్టపరిహారంతో పాటు భూమికి భూమి, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ, ఒక ఇంటికి ఉద్యోగం పునరావాసం ప్రభుత్వాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భూనిర్వాసితులైన బాధితులు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

## వైఎస్సార్ కడప జిల్లాపై కేబినెట్ నిర్ణయం హర్షనీయం

**జనసేన సీనియర్ నేత డా దాసరి రవిశంకర్**

**వేంపల్లి, మార్చి 18: ప్రభాతవార్త**



గత వైసీపీ ప్రభుత్వం పెట్టిన వైఎస్సార్ జిల్లాను నేడు తమ ఎన్డీయే కూటమి ప్రభుత్వం కేబినెట్ లో వైఎస్సార్ కు కడప ను చేర్చి కేబినెట్ లో నిర్ణయం తీసుకోవడం హర్షనీయమని జనసేన పార్టీ పులివెం దుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు ఉమ్మడి రాష్ట్రంలోనే కడప జిల్లాకు ఎంతో పేరు ప్రఖ్యాతులు యని అన్నారు. కడపకు గొప్ప చరిత్ర ఉందని చెప్పారు.కృపాచా ర్యుల పేరుతో పూర్వం కృపాన గరంగా ఉండేదని ఆ తర్వాత 1808 లో కడప గా రూపాంతరం చెందిందని చెప్పారు.అన్నమయ్య,భక్త కన్నప్ప,వీర బ్రహ్మేంద్ర స్వామి నడయాడిన నేల కడప జిల్లా అని చెప్పారు.అలాంటి గొప్ప చరిత్ర ఉన్న కడప జిల్లా ను గత ప్రభుత్వం వైఎస్సార్ జిల్లా గా మార్చడం పై గతంలో నాటి ప్రతి పక్షమైన టిడిపితో సహా అన్ని రాజకీయ పార్టీలు,ప్రజా వ్యతిరేకించాయని చెప్పారు.అయినా ఎవరి మాటా ఖాతరు చేయకుండా పేరు మార్చారని, అయితే ఇప్పుడు తమ ఎన్డీయే కూటమి ప్రభుత్వం వైఎస్సార్ అనే పేరు కు కడప ను జోడించి, వైఎస్సార్ కడప జిల్లా తీర్మానం చేయడం పట్ల సర్వత్రా హర్షం వ్యక్తం అవుతోందని చెప్పారు.అయినా ఈ పేరు అందరికీ ఆమోదయో గ్యమైంద న్నారు.ఈ సందర్బంగా కేబినెట్ కు దాసరి రవిశంకర్ అభినందనలు తెలియజేశారు.

**విద్యుత్ మీటర్ రీడర్స్ యొక్క**

## ఉద్యోగ భద్రత కాపాడండి




**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 18 ప్రభాతవార్త :**
విద్యుత్ సంస్థ నే నమ్ముకుని సుమారు 10 నుండి 15 సంవత్సరాలుగా పనిచేస్తున్నటువంటి విద్యుత్ మీటర్ రీడర్స్, స్మార్ట్ మీటర్స్ వస్తున్నటువంటి తరుణంలో మీటర్ రీడర్లు ఉపాధి కోల్పోయి రోడ్డున పడకుండా, విద్యుత్ సంస్థలోని ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని అనేక పోరాటాలు చేయగా, 2024 ఫిబ్రవరి 20 తేదీన అడిషనల్ సెక్రటరీ మరియు మూడు డిస్కం సీఎండీలు మరియు మీటర్ రీడర్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ఆ సమావేశంలో ప్రధానమైన నాలుగు అంశాలపై చర్చించగా ఆ చర్చలో భాగంగా అడిషనల్ సెక్రటరీ మరియు మూడు డిస్కములు సీఎండీలు మరియు మీటర్ రీడర్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి ప్రధానమైన నాలుగు అంశాలపై చర్చించగా ఆ చర్చలో భాగంగా అడిషనల్ సెక్రటరీ నాలుగు అంశాలపై సుదీర్ఘ చర్చ జరిగిన అనంతరం మీటర్ రీడర్స్ రూపంలో మీటర్ రీడర్స్ హామీ ఇవ్వడం జరిగిందని ఆ హామీలను వెంటనే నెరవేర్చాలని ఆంధ్రప్రదేశ్ విద్యుత్ మీటర్ రీడర్స్ రాష్ట్ర కార్యాచరణ కమిటీ ఉపాధ్యక్షుడు షేక్ గఫర్ భాషా అన్నారు. ఇచ్చిన హామీలను వెంటనే అమల పరచాలని మంగళవారం ప్రొద్దుటూరు ట్రాన్స్కో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రమణా రెడ్డి కి వినతి పత్రం ఇచ్చి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో విద్యుత్తు మీటర్ రీడర్స్ పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు తనిఖీ



**సిద్దవటం, మార్చి 18, ప్రభాతవార్త:**
ఉపాధి హామీ పనులను మండల అభివృద్ధి అధికారిణి ఫణిరాజకుమారి ఆకస్మిక తనిఖీ చేసి కూలీల వివరాలు సేకరించారు. మండలంలోని జంగాలపల్లి గ్రామం ఎస్సీ కాలనీ పెద్ద వంకలో జరుగుతున్న చెక్‌డ్యాం పూడిక పనును తనిఖీ చేసి కూలీల వివరాలు సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మంగళవారం మాట్లాడుతూ కూలీలు ప్రతి రోజు ఉదయం 6 గంటల నుంచి 11 గంటల వరకు పని చేసి వెళ్లిపోవాలని వడదెబ్బ తగలకుండా ఓఆర్ఎస్ ప్యాకెట్లు మంచినీరు ఎక్కువగా తీసుకోవాలని ఆమె తెలిపారు. పనులు కల్పించిన ప్రదేశాలలో పనులు చేసేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రతి ఒక్కరూ పనికి వచ్చే విధంగా చూడాలని ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ మహేష్‌కు తెలిపారు.

## 20న గుండె సంబంధిత వైద్యులు రాక

**వేంపల్లె, మార్చి18(ప్రభాత వార్త):**
ఈనెల 20వ తేదీ గురువారం ప్రముఖ కార్డియాలజీస్ట్ వైద్యులు డాక్టర్ ఎన్.శ్రావణ్ కుమార్ రెడ్డి వేంపల్లెకు రానున్నట్లు డాక్టర్ బాషా హాస్పిటల్ సిబ్బంది తెలిపారు. కడప నగరంలోని వేదాంత హాస్పిటల్ కి చెందిన ప్రముఖ వైద్య నిపుణులు గుండె సంబంధిత వ్యాధులపై వైద్య సేవలు అందించనున్నట్లు వెల్లడించారు. దీంతో పాటు ఇసిజీ, 2డి ఇకో సేవలు అందుబాటులో ఉన్నా యని తెలిపారు. మండలంలోని ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకో వాలని విజ్ఞప్తి చేశారు. గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు డాక్టర్ అందుబాటులో ఉండనున్నట్లు తెలిపారు. మరిన్ని సమాచా రం కోసం స్థానిక బాషా హాస్పిటల్ సిబ్బందిని సంప్రదించాలని కోరారు.

## జంగాలపల్లిలో స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాం

**సిద్దవటం, మార్చి 18, ప్రభాతవార్త:**
గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకోవాలని పొడి చెత్త, ఎండు చెత్త వేరు వేరుగా చేయాలని స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రాంలో జంగాలపల్లి గ్రామంలో ఎంపీడీవో ఫణి రాజకుమారి తెలిపారు. సిద్దవటం మండలంలోని జంగాలపల్లి గ్రామంలో మంగళవారం స్పెషల్ డ్రైవ్ శానిటేషన్ ప్రోగ్రాంలో ఎంపీడీవో ఫణిరాజకుమారి పాల్గొని గ్రామాన్ని పరిశుభ్రంగా పెట్టుకోవాలని ఆ ప్రాంత వాసులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాన్ని ప్రతి ఒక్కరూ పరిశుభ్రంగా పెట్టుకొని ప్రతి రోజు గ్రామంలో చెత్త సేకరణ సేకరించి హరిత రాయబారులకు పొడి, తడి చెత్త వేరు వేరుగా చేసి అందజేయాలని వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు నీటి సమస్య రాకుండా తగు ఏర్పాట్లు చేస్తున్నామని సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తీసుకురావాలని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విస్తరణాధికారి మెహతాబ్ యాస్మిన్ గ్రామ సర్పంచ్ వెంకటమ్మ, సర్పంచ్ ప్రతినిధి శ్రీనివాసులు, పంచాయతీ సెక్రటరీ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైవియూ ఇన్చార్జ్ వీసిగా శ్రీనివాసరావు..



**కడప కార్పొరేషన్ మార్చి 18 ప్రభాతవార్త:**
కడప యోగి వేమన విశ్వవిద్యాలయం ఇన్చార్జి వీసీగా విక్రమ్ సింహపురి విశ్వవిద్యాలయం ఉపకులపతి అల్లం శ్రీనివాసరావును నియమిస్తూ ఉన్నత విద్యామండలి ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో విసీగా నియమితులై బాధ్యతలు సైతం స్వీకరించిన పి.ప్రకాష్ బాబును పుదుచ్చేరి కేంద్ర విశ్వవిద్యాలయం వీసీగా కేంద్ర ప్రభుత్వం నియమించింది. ఆయన వైవియూ నుంచి వైదొలికిన నేపథ్యంలో ఇంచార్జ్ వీసీగా నియమిస్తూ ఉత్తర్వులు జార్ చేసింది. శ్రీనివాసరావు బాధితులు స్వీకరించనున్నారు.

## రాజుకుంట,చింతలచెలిక లో మెడికల్ క్యాంపు


బీపీ పరీక్షలు, మందులు ఇస్తున్న సిబ్బంది.

**చిట్వేలి, మార్చి 18, ప్రభాతవార్త:**
మండల ప్రాథమిక వైద్యాధికారి డాక్టర్ అన్సారి ఆదేశాల మేరకు మంగళవారం రాజుకుంట మరియు చింతలచెలిక గ్రామాలలో మండల హెల్త్ ఆఫీసర్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహించారు. జ్వర పీడిత బాధితుల నుంచి రక్త నమూనాలు సేకరించారు.కాళ్ల,కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి మలేరియా, డెంగ్యూ టైఫాయిడ్ సంబంధిత జ్వరాలకు రక్త పరీక్షలు నిర్వహించారు. వేడి నీటిని తాగాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఎల్ హెచ్ పి లు నిహారిక, మంజుల, ఏఎన్ఎం ఫరీద, శాంతకుమారి, ఆశలు సక్కుబాయి,బాలమ్మ, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## మంత్రులు, శాసనసభ్యుల పోటోల్లో ఎమ్మెల్యే


ముఖ్యమంత్రితో కలసి ఎమ్మెల్యే ఉన్న ఫోటో

**మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :**
ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో మంగళవారం అమరావతిలో చిత్రీకరించిన గ్రూప్ ఫోటోలో మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్‌బాషా పాల్గొన్నారు. మంత్రులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులతో కలసి చర్చా కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనడం జరిగింది. అరుదుగా జరిగే ఫోటో ఎగ్జిబ్యూషన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొనడం పట్ల నియోజకవర్గంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు అభినందిస్తున్నారు.

# జుట్టు సమస్యలకు కాకర !

**కాకరతో చేసిన వంటకాలు తినాలంటే అబ్బా.. చేదు అనుకోకుండా ఉండలేం. అయితే కాకరకాయ వల్ల మనకు ఆరోగ్య ప్రయోజనాలు ఎన్నో ఉన్నాయన్న విషయం తెలిసిందే. కాకర వల్ల కేవలం ఆరోగ్యానికే కాదు..**

మన కురుల అందానికీ ఎంతో మేలు జరుగుతుంది. కాకర రసం తరచూ పట్టించడం వల్ల జుట్టు రాలే సమస్య తగ్గుముఖం పడుతుంది. అలాగే కుదుళ్లు దృఢంగా, కురులు ఒత్తుగా తయార వుతాయి. అలాగే దీనిలో ఉండే కుదుళ్లు దృఢంగా, కురులు ఒత్తుగా తయారవు తాయి. అలాగే దీనిలో ఉండే యాంటీమైక్రోబియల్ గుణాల వల్ల చుండ్రు, తలలో వచ్చే ఇతర ఇన్ఫెక్షన్లు దరి చేరకుండా ఉంటాయి. ఈ ప్రయోజనాలను పొందాలంటే ఏం చేయాలో తెలుసుకుందాం..

**జుట్టు రాలే సమస్యకు...** ఈ రోజుల్లోనఎంతోమంది ఎదుర్కొనే సమస్య జుట్టు రాలిపోవడం. ఈ క్రమంలో కాకర రసాన్ని ఉపయోగిస్తే ఈ సమస్య నుంచి బయటపడచ్చు. దీనికోసం అరకప్పుకాకర రసాన్ని తీసుకొని దానిలో చెంచా కొబ్బరి నూనెను కలపాలి. ఈ మిశ్రమాన్ని జుట్టు మొత్తానికి పట్టించాలి. మాడుకు కూడా రాసి ఐదు నుంచి పది నిమిషాల పాటు మర్దన చేసుకోవాలి. ఆ తర్వాత ముప్పై నుంచి నలభై నిమిషాల పాటు ఆరనివ్వాలి. అనంతరం గోరువెచ్చని నీటితో తలస్నానం చేయాలి. ఈ మిశ్రమాన్ని వారంలో రెండుసార్లు అప్లై చేసుకోవడం ద్వారా జుట్టు రాలే సమస్య అదుపులోకి వస్తుంది.

**చివర్లు చిట్లితే...** మన ఉపయోగించే హెయిర్‌కేర్ ఉత్పత్తుల్లోని రసాయనాలు, బయట కాలుష్యం ప్రభావం కారణంగా జుట్టు చివర్లు చిట్లడం సాధారణ సమస్యగా మారిపోయింది. దీనిపై మనం తలస్నానం చేసే విధానం కూడా ప్రభావం చూపుతుంది. దీన్ని నివారించడానికి సరిపడినంత కాకరకాయ రసాన్ని తీసుకొని కురులకు పట్టించాలి. 40 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు సార్లు చొప్పున చేస్తే.. మూడు వారాల్లో మంచి ఫలితం కనిపిస్తుంది.

**చుండ్రు తగ్గించడానికి ....** కురుల విషయంలో తగినంత శ్రద్ధ వహించకపోవడం, పోషకాహారం తీసుకోక పోవడం, కాలుష్యం తదితర కారణాల వల్ల చుండ్రు సమస్య ఎదురవుతుంది. దీనికోసం కొద్దిగా జీలకర్ర తీసుకొని మెత్తటి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని కాకర రసంలో కలిపి దాన్ని మాడుకు అప్లై చేసుకోవాలి. కొంతసేపు ఆరనిచ్చి ఆ తర్వాత గోరువెచ్చని నీటితో శుభ్రం చేసుకోవాలి. ఇలా వారానికి రెండు నుంచి మూడుసార్లు చేయడం ద్వారా చుండ్రు సమస్య నుంచి విముక్తి కలుగుతుంది.

## నీటి సంపులో పడి బాలుడు మృతి

**మదనపల్లె క్రైమ్ మార్చి 18 ప్రభాతవార్త.**
ఇంటి ముందు ఏర్పాటుచేసిన నీటి సంపులో పడి ఐదేళ్ల బాలుడు మృత్యువాత పడ్డ విషాదకర సంఘటన మంగళవారం రాత్రి మదనపల్లెలో జరిగింది. పోలీసులు, మృతుని కుటుంబీకుల కథనం మేరకు వివరాలు ఎలా ఉన్నాయి. పట్టణ శివారులోని చంద్ర కాలనీలో నివాసం ఉన్న రాజశేఖర్ రెడ్డి, గీత దంపతుల రెండవ కుమారుడు చైతన్య (05), ఇంటి ముందు ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీటి సంపులో పడ్డాడు. తల్లిదండ్రులు గమనించి వెంటనే స్థానిక జిల్లా ఆసుపత్రికి తరలించగా, పరీక్షించిన ఆసుపత్రి అత్యవసర విభాగం డాక్టర్లు బాలుడు అప్పటికే మృతి చెందాడని తెలిపారు. బిడ్డ మరణ వార్తతో తల్లిదండ్రులు కన్నీరు మున్నీరుగా విలపించడం చూపరుల హృదయాలను తీవ్రంగా కలసివేసింది.

# లక్ష్యయ సాధనకు కృషి, పట్టుదల రెండు అవసరం

**పీలేరు మార్చి 18 ప్రభాతవార్త:**

ప్రతి మనిషి తను కోరుకున్నది సాధించాలంటే తపన ఉంటే సరిపోదని, లక్ష్యయ సాధనకు తగిన క్రమశిక్షణ, కృషి, పట్టుదల, ఏకాగ్రత, అంకిత భావం కూడా చాలా అవసరమని జొన్నగడ్డల బాలువికాస్ నిరూపించాడని పీలేరు మండల విద్యాశాఖ అధికారి లోకేశ్వర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక తిరుపతి రోడ్డు మార్గంలోని విఎస్ఎన్ సిద్ధార్థ విద్యాసంస్థలో, ఆ సంస్థ అధినేత్రి వడ్లమూడి మాధవి కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన స్టాఫ్ సెలక్షన్ కమీషన్ సిజిఎల్ 2024 పరీక్షలో ప్రతిభ చాటి, జిఎస్‌టి ఇన్స్పెక్టర్‌గా ఎంపికైన తమ పాఠశాల పూర్వవిద్యార్థి జొన్నగడ్డల బాలు వికాస్‌కు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. హాజరైన ఎంఈఓ మాట్లాడుతూ బాలు వికాస్ సిజిఎల్ పోటీ పరీక్ష జనరల్ కేటగిరిలో జాతీయస్థాయి 1173వ ర్యాంకు సాధించి ఇన్స్పెక్టర్ ఆఫ్ జి.ఎస్.టి అండ్ సెంట్రల్ ఎక్సైజ్‌కు ఎంపిక అవడం హర్షించదగ్గ విషయమన్నారు. విఎస్ఎన్ విద్యా సంస్థల అధినేత్రి వడ్లమూడి మాధవి మాట్లాడుతూ వికాస్ పదిలో 10/10 గ్రేడింగ్ సాధించి నాడు, ఎలాంటి శిక్షణ పొందకుండానే సొంతంగా చదివి ఎస్.ఎస్.సీ.జీ.ఎల్ 2024 పరీక్షలో అద్భుత విజయాన్ని సాధించి నేడు, తమ పాఠశాలతో పాటు పీలేరు పట్టణానికి, తన



బాలు వికాస్‌ను సత్కరిస్తున్న ఎంఈఓ, విఎస్ఎన్ సిద్ధార్థ కరస్పాండెంట్

తల్లిదండ్రులకు, చదువు నేర్పిన గురువులకు మంచి పేరు, ప్రఖ్యాతి తెచ్చిపెట్టాడని ప్రశంసించారు. ఈ సందర్భంగా ఎంఈఓ లోకేశ్వర్ రెడ్డి, విఎస్ఎన్ సిద్ధార్థ అభినేత్రి మాధవి బాలు వికాస్ కు శాలువా కప్పి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి జలకనూరి మురళీధర్ రాజు, పాఠశాల ప్రిన్సిపాల్ చంద్రశేఖర్, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

## రామక్రిష్ణ కుటుంబానికి అండగా టిడిపి

**పార్లమెంటరీ నాయకులు ఆర్‌జె.వెంకటేష్**



ఆర్థికసాయం అందిస్తున్న దృశ్యం

**మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :**

వైకాపా కార్యకర్తల చేతిలో హత్యకు గురైన టిడిపి కార్యకర్త రామక్రిష్ణ కుటుంబానికి తెలుగుదేశం పార్టీ ఎప్పటికి అండగా ఉంటుందని రాజంపేట పార్లమెంటరీ అధికార ప్రతినిధి ఆర్‌జె.వెంకటేష్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని నిమ్మనపల్లె సర్కిల్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల ఉమ్మడి చిత్తూరుజిల్లాలోని పుంగనూరు నియోజకవర్గ చంద్రమాకులపల్లె గ్రామ పంచాయితీ క్రిష్ణాపురంకు చెందిన టిడిపి కార్యకర్త రామక్రిష్ణ వైసిపి నాయకుల చేతిలో హత్యకు గురైన విషయం తెలిసిందేనన్నారు. రామక్రిష్ణ కుమారుడైన సురేష్‌ను పార్టీ కార్యాలయంకు పిలిపించి రూ.50వేలు ఆర్థిక సాయం అందజేయడం జరిగిందన్నారు. ఇందులో ఆర్‌జె.వెంకటేష్ రూ.10వేలు, సతీష్‌కుమార్ రూ.10వేలు, చంద్రారెడ్డి రూ.5వేలు, రమేష్ రూ.5వేలు మరికొంతమంది రూ.20వేలు పోగుచేసి అందించడం జరిగిందన్నారు. టిడిపిలో కోటి మంది కార్యకర్తలు ఉన్నారని ఎవరికైనా ఆపద కలిగితే తక్షణం ఆదుకొంటామన్నారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రోద్భలంతోనే హత్య జరిగిందన్నారు. వైకాపా నాయకులు ఇప్పటికైనా హత్యా రాజకీయాలకు స్వస్థి పలకాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాటకొండ మధుబాబు, వెంకటరమణ, నరసింహారెడ్డి, చెంగారెడ్డి, రమేష్, ఎల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## దేవాదాయశాఖ భూములను పరిరక్షించండి

**సబ్‌కలెక్టర్‌కు బివైఎస్ నాయకులు విన్నపం**



సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

**మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :**

మదనపల్లె నియోజకవర్గంలో అన్యాక్రాంతం అవుతున్న దేవాదాయశాఖ భూములను పరిరక్షించాలంటూ బివైఎస్ అధ్యక్షులు పునిత్ మంగళవారం సబ్ కలెక్టర్ మేఘస్వరూప్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని దేవాదాయశాఖ పరిధిలో ఉన్న కోట్లాదిరుపాయల భూములు ప్రైవేటు వ్యక్తులు కబ్జా చేశారన్నారు. అక్రమంగా నిర్మాణాలు, బంకులు ఏర్పాటు చేసుకొని దేవాదాయశాఖకు తీవ్ర నష్టం కలిగిస్తున్నారన్నారు. అంతేకాకుండా దేవాలయ భూముల్లో కోట్లు విలువ చేసే ఇసుకను అక్రమంగా తరలించి సొమ్ము చేసుకొంటున్నారన్నారు. దేవాదాయ భూముల్లో అక్రమంగా నిర్మాణాలు చేపట్టి నివాసాలు ఉంటున్నారన్నారు. నిర్మాణాలను, బంకులను, అక్రమ ఇసుక తరలింపును వెంటనే అడ్డుకొని దేవాదాయశాఖ భూములను పరిరక్షించాలనికోరారు. లేనిపక్షంలో బహుజన యువసేన ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జిలాని బాషా, ఆది, షషికుమార్, ద్వారక, జగదీష్, వంశీ, శ్రీనాథ్, వెంకటేష్, వినయ్, శంకర్, జశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా

# అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన

**ప్రొద్దుటూరు మార్చి 18 ప్రభాతవార్త**



ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా రాష్ట్ర మాల మహానాడు జాతీయ అధ్యక్షుడు రామాజీ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం ప్రొద్దుటూరు పట్టణం పాత బస్టాండ్ లోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ భారత రాజ్యాంగ విరుద్ధం అంటూ తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేశారు. రాష్ట్ర మాల మహానాడు రామోజీ వర్గం జాతీయ అధ్యక్షులు రామోజీ ఇమ్మానియేల్ మాట్లాడుతూ ఢిల్లీ అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదం చేయడం ఎస్సీ దళిత బిడ్డలను విడదీయడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. అంతే కాకుండా ఈ ఎన్డీఏ కూటమి ప్రభుత్వం బిల్లును ఆమోదించిన దానిని మేము ప్రజాసంఘులు అందరం కలిసి వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మురళీ ప్రసాద్, రాష్ట్ర సోషల్ మీడియా అధ్యక్షులు ఆకుమల్ల ప్రణయ్ కుమార్, రాష్ట్ర సమన్వయకర్త మేకల ఓబులేసు, అరుణ్ కుమార్, సంగటి పుల్లయ్య, సాత్రి లక్ష్మయ్య, చంద్రబాబు, పందిటి మోహన్, నాగరాజు, నారాయణ రామారావు, దళిత ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

### జిల్లా పేరులో "కడప" అనే పదాన్ని పునరుద్ధరించడం శుభ పరిణామం

**డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి**

**ప్రొద్దుటూరు అర్బన్, మార్చి 18, ప్రభాతవార్త :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, మన జిల్లా పేరులో "కడప"అనే పదాన్ని పునరుద్ధరించి, జిల్లా పేరును "వైఎస్సార్ కడప" జిల్లా గా మార్పు చెయ్యాలని నిర్ణయం తీసుకోవటం శుభపరిణామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన హామీల ప్రత్యేక హోదా సాధన సమితి అధ్యక్షుడు డాక్టర్ పాతకోట శ్రీనాథ్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. 2022 వ సంవత్సరం నుంచి జిల్లా పేరులో కడపని పునరుద్ధరణ చెయ్యాలని వివిధ కార్యక్రమాలు నిర్వహించటం జరిగిందని, "కడప"అంటే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి తొలి గడప అని మనందరికి తెలుసని, వేల సంవత్సరాల చరిత్ర కలిగిన కడప ని జిల్లా పేరులో పునరుద్ధరణ చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, రాష్ట్ర ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నామన్నారు. భవిష్యత్ లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో, ఏ పార్టీ అధికారం లోకి వచ్చినా, కడప పేరుకు ఉన్న విశిష్టతను, చారిత్రక నేపథ్యంని సంరక్షించాలని విన్నవించుకుంటున్నామన్నారు.

## వందశాతం టీకాల లక్ష్యాన్ని సాధించాలి



వైద్య సిబ్బందితో మాట్లాడుతున్న జిల్లా అధికారి డాక్టర్ ఉషశ్రీ

**వాల్మీకిపురం మార్చి 18 ప్రభాతవార్త :**

వందశాతం టీకా ల లక్ష్యయాలు సాధించాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ ఉషశ్రీ అన్నారు. మంగళవారం చింతపర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుచు పి.హెచ్‌సిలో కాన్పులు జరిగేలా స్టాఫ్‌నర్స్‌లు కృషి చేయాలని అన్నారు. వ్యాక్సినేషన్‌లో భాగంగా డీప్ ఫ్రీజ్, ఐ.ఎల్.ఆర్‌లు తనిఖీ చేశారు. టెంపరేచర్ రికార్డు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఎండాకాలంలో సెలైన్, ఓ.ఆర్.ఎస్ స్టాక్ అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సన, పర్యవేక్షకులు సుధాకర్, భానుబి, సిబ్బంది పాల్గొన్నారు.

## కులవృత్తుల వారికి ఆదరణ పథకం

**ముద్దనూరు, మార్చి 18,ప్రభాతవార్త:**

వెనుకబడిన తరగతులకు చెందిన కుల వృత్తుల వారికి 2024,25 సంవత్సరానికి గాను రాష్ట్ర ప్రభుత్వం ఆదరణ పథకం కింద పనిముట్లను అందజేయనుందని ఎంపీడీవో ముకుంద రెడ్డి తెలియజేశారు.19 వ తేదీ బుధవారం నాడు మధ్యాహ్నం 3 గంటలకు ఎం డి ఓ కార్యాలయం నందు సమావేశం నిర్వహించబడునని, ఈ కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ, హెయిర్ డ్రెస్సింగ్, మ్యూజికల్స్, బాస్కెట్లు, బ్లాక్ స్మిత్, కార్పెంటర్, చేపలు పట్టు వారు, జనరల్ పవర్ టూల్స్, స్వర్ణకారులు, కుమ్మరి, పాల వ్యాపారులు, రజకులు/లాండ్రీ, శిల్పులు, టైలరింగ్, చేనేత, వడ్రంగి, రాతిచెక్కడం వంటి సాంప్రదాయ వృత్తులలో నిమగ్నమైన వ్యక్తులకు స్థిరమైన ఆదాయాన్ని మెరుగుపరచుటకు పనిముట్లను అందించడం జరుగుతుందన్నారు. కావున సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్లు, కుల వృత్తుల వారిని ఈ సమావేశమునకు తప్పక హాజరు అయ్యి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## బహిరంగ వేలం పాట

**లక్కిరెడ్డిపల్లె, మార్చి 18, ప్రభాత వార్త**

లక్కిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీలోని బస్టాండ్ గేటు, కాంప్లెక్స్ గదులు ఈ నెల 20న స్థానిక పంచాయతీ కార్యాలయంలో బహిరంగా వేలంపాట నిర్వహిస్తున్నట్లు పంచాయతీ సెక్రెటరీ సుదర్శన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. 2025, 26 సంవత్సరం బస్టాండ్ గేటు,కాంప్లెక్స్ గదులకు సంబందించిన వేలంపాట నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. పాటలో పాల్గొనే వారు బస్టాండ్ గేటుకు లక్ష రూపాయలు. గదులకు 20వేల రూపాయలు ధరావత్తులు చెల్లించి పాటలో పాల్గోనాలని పాట దక్కించుకున్నవారు మొత్తం రుసుం చెల్లించి రసీదు పొందవలయునని ఆయన తెలిపారు.

## పిటిఎం మండలంలో ఘోర రోడ్డు ప్రమాదం

**ఇద్దరు యువకులు మృతి**

**మదనపల్లి క్రైమ్, మార్చి 18 ప్రభాతవార్త.**

పిటిఎం మండలంలో మంగళవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదంలో చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. ఏటీఎం మండలం అంబేద్కర్ కాలనీకి చెందిన శంకర కుమారుడు శ్రీనివాసులు (22), అదే కాలనీకి చెందిన చందు (22) లు ఇద్దరు మంచి స్నేహితులు. వీరిద్దరూ సోమవారం రాత్రి సినిమా చూడటం కోసం బి కొత్తకోటకు ద్విచక్ర వాహనంలో వెళ్లారు. సినిమా ముగిసిన అనంతరం అర్ధరాత్రి ఒంటిగంట ప్రాంతంలో తిరిగి స్వగ్రామం వెళ్తుండగా, పిటీఎం మండలం, బూర్లపల్లె వద్ద గుర్తుతెలియని వాహనం ఢీకొంది. జరిగింది. ఈ ప్రమాదంలో శ్రీనివాసులు అక్కడికక్కడే మృతి చెందగా చందుకు తీవ్ర గాయాలు అయ్యాయి. గాయపడిన చందన మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందాడు. పిటిఎం ఎస్ఐ హరిహర ప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాలను శవపరీక్షల అనంతరం, కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ప్రతి పాఠశాలలో స్కౌట్ యూనిట్ తప్పనిసరి

**జిల్లా సెక్రటరీ నరసింహారెడ్డి**

**మదనపల్లె, మార్చి 18 ప్రభాతవార్త :**



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సెక్రటరీ

అన్ని రకాల ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో స్కౌట్ యూనిట్‌ను తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా కార్యదర్శి ఎం. నరసింహారెడ్డి తెలిపారు. మంగళవారం పట్టణంలోని జిఆర్‌టిహైస్కూల్ నందు భారత్ స్కౌట్అండ్ గైడ్స్ యూనిట్ లీడర్లకు ఒక్కరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్కౌట్ నందు ప్రవేశం పొందిన విద్యార్థుల వివరాలను ఈనెల 31లోగా ఆన్‌లైన్ నందు నమోదు చేయాలన్నారు. పాఠశాలలో నిర్వహించాల్సిన స్కౌట్ కార్యకలాపాల గురించి అవగాహన కల్పించారు. విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి స్కౌట్ శిక్షణ దోహద పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమీషనర్ చంద్రశేఖర్, ఏఎస్ఓసి.లక్ష్మీకర్, అడ్వాన్స్ స్కౌట్ మాస్టర్స్ మహమ్మద్‌ఖాన్, రవీంద్రారెడ్డి, స్కౌట్ కమ్యూనిటి డెవలప్‌మెంటు సభ్యులు లక్ష్మిరెడ్డి, మాస్టర్స్, గైడ్ క్యాప్టన్స్, కబ్ మాస్టర్స్, ఫ్లాక్ రీడర్స్, సభ్యులు పాల్గొన్నారు.

## బస్సును ఢీ కొన్న కారు..ఒకరు మృతి

**కురబలకోట, మార్చి 18 ప్రభాతవార్త :**



కారు డ్రైవర్ పాతచిత్రం

కురబలకోట మండలంలో కడప మార్గంలో మద్యాహ్నం వారిపల్లె వద్ద మంగళవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. కడప నుండి బెంగుళూరుకు కారులో వెలుతూ మార్గమద్యంలో మద్యాహ్నవారిపల్లె వద్ద ఎదురుగా వస్తున్న ఆర్టీసి బస్సు ను ఢీ కొనడంతో కారు డ్రైవర్ జహీర్‌ఖాన్ (27)అక్కడిక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లెలోని జిల్లా ఆసుపత్రికి తరలించారు. ముదివేడు పోలీసులు సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఎస్ఐ దిలీఫ్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## థర్మల్ పవర్‌ప్లాంటు సందర్శన




థర్మల్ ప్లవర్‌ప్లాంటును పరిశీలిస్తున్న విద్యార్థులు

**కురబలకోట, మార్చి 18 ప్రభాతవార్త :**

విశ్వం ఇంజనీరింగ్ కళాశాల మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులు కడప జిల్లాలోని రాయలసీమ థర్మల్ పవర్ ప్లాంటును సందర్శించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు పరిశ్రమ అనుభవాలను పెంపొందించే లక్ష్యంగా ఈ ప్లాంటును సందర్శన నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమణా రెడ్డి తెలిపారు. ఆ ప్లాంటులో విద్యుత్ ఉత్పత్తి విధానం,థర్మల్ ఇంజనీరింగ్ ప్రక్రియను ఆదునిక యంత్రం భద్రతా ప్రమాణాలు తదితర అంశాలపై అవగాహన విద్యార్థులు పొందారని, హెచ్‌ఓడి డాక్టర్ కె.సతీష్‌కుమార్‌రెడ్డి తెలిపారు. విద్యార్థులకు థర్మల్‌పవర్‌ప్లాంటు ఇంజనీర్ గంగాధర్, ప్లాంటు వివిధ విభాగాలకు తీసుకొని విద్యుత్ ఉత్పత్తి విధానాన్ని ప్రాక్టికల్‌గా చూపించారు. ప్లాంటులో బాయిలర్లు, స్టీమ్ అర్భన్స్, జనరేటర్లు, కూలింగ్ టవర్లు, కాలుష్య నియంత్రణ, విద్యుత్ ఉత్పత్తిలపై ప్రాముఖ్యతను వారికి వివరించారు.

## కూటమి పొత్తు ధర్మాన్ని పాటించండి

**తంబళ్లపల్లె మార్చి 18 ప్రభాతవార్త ః**



ఎంపీడీవోతో పోతుల సాయినాథ్.

నియోజకవర్గం లో కూటమి నాయకులు, అధికారులు సైతం కూటమి పొత్తు ధర్మాన్ని పాటించాల్సిన అవసరం ఉందని తంబళ్లపల్లె జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్ సూచనలు చేశారు. మంగళవారం ఆయన తంబళ్లపల్లె మండల కార్యాలయాలలో సుడిగాలి పర్యటన చేశారు. ఎంపీడీవో లోకేష్ రెడ్డి, ఏపీఓ అంజనప్ప, హౌసింగ్ ఇతర అధికారులతో విడివిడిగా చర్చించారు. ఈ మధ్యకాలంలో మంజూరైన గోకులాలు, బిసి రుణాల పై చర్చించి కూటమిలో భాగస్వామిగా ఉన్న జనసేన కార్యకర్తలకు న్యాయం చేయాలన్నారు. మండల అభివృద్ధి పనులలో సైతం కూటమి నాయకుల సలహాలు, సూచనలు పరిగణలోకి తీసుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వంలో అవినీతి రహిత పాలన కొనసాగుతోందని భవిష్యత్తులో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో సైతం కూటమి నాయకుల సమిష్టి కృషితో విజయ దుందుభి మోగించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట జనసేన నాయకులు ఎద్దుల నరసింహులు, రాజారెడ్డి, టిడిపి మండల అధ్యక్షుడు రెడ్డప్పరెడ్డి, గోపి దీన్నేచంద్ర,బిజెపి మండల అధ్యక్షుడు రమణ, శంకర్ రెడ్డి, మండలంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పక్కాగృహాలను త్వరితగతినే పూర్తిచేయాలి

**లక్కిరెడ్డిపల్లె, మార్చి 18, ప్రభాత వార్త**

2019, 2024 మధ్యకాలంలో మంజూరై ఇల్లును నిర్మించుకోలేక మధ్యలో ఆగిపోయిన గృహాలను త్వరితగతినే పూర్తి చేయలని హౌసింగ్ పీడీ శివయ్య పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని అనంతపురం, హరిజనవాడ, వడ్డెపల్లె, చౌటపల్లె గ్రామాలలో అసంతృప్తిగా ఉన్న పక్కాగృ హాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన లబ్దిదారులతో మాట్లాడుతూ సోమతిలేక ఇల్లు నిర్మించుకోలేక మధ్యలో ఆగిపోయిన వాటికి ప్రభుత్వం 3 అధనంగా ఎస్సీ బీస్సీ 50 వేలు, ఎస్టీలకు 75వేల రూపాయలు ఇస్తోందని లబ్దిదారులు ముందుకువచ్చి ఇల్లు నిర్మించుకోవాలన్నారు. పనులు మొదలు పెట్టిన వెంటనే బిల్లులు ఇస్తామన్నారు. ఆయ గ్రామ సచివాలయల్లో, మండల హౌసింగ్ కార్యాలయంలో ధరఖాస్తులు ఆన్లైన్ చేసుకోవచ్చున్నారు. ఈ ఏడాది మంజూరు అయ్యే ఇల్లుకు 4,30 లక్షల రూపాయలు ప్రభుత్వం ఇస్తుందన్నారు. ధరఖాస్తుదారులు ఎస్సీ,ఎస్టీ,బీసీలు తప్పక కుల, ఆదాయ, ధృవపత్రాలను సమర్పించాలన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ జనార్దన్ అస్టెంట్ ఇంజనీర్లు అంజి తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వ్యర్థాలను అరికట్టాలని వినతి

**వాల్మీకిపురం, మార్చి 18 ప్రభాతవార్త :**



వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

పట్టణశివారు ప్రాంతాలన్నీ ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోతున్నాయని, దీంతో వాతావరణ కాలుష్యం రోజురోజుకు పెరిగిపోతుందని పీలేరు. నియోజకవర్గ మైనార్టీ సంఘం అధ్యక్షుడు సయ్యద్బాషా తెదేపా నాయకులతో కలిసి మంగళవారం స్థానిక ఎంపీడీవో మనోహర్రాజుకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో వీధి వీధికి హోటల్స్ వెలిసాయని, ఏ హోటల్లో చూసినా ఇడ్లీ, సాంబర్లకు ప్లాస్టిక్ పేపర్స్‌ను వాడటంతో పాటు చిల్లర కొట్టుల్లో సైతం ప్లాస్టిక్ కవర్లు, వాటర్ ప్యాకెట్లు ఇలా పట్టణ శివారు ప్రాంతమంతా ఎటు చూసినా ప్లాస్టిక్ కవర్లు, ప్లాస్టిక్ వాటర్ బాటిళ్లతో పాటు ప్లాస్టిక్ వ్యర్థాలతో నిండిపోయాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు ఇప్పటికైనా స్థానిక అధికారులు చర్యలు తీసుకుని ప్లాస్టిక్ వ్యర్థాలను కట్టడి చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ సామిలేటికి, పంచాయతీ ఈవో రవీంద్రనాథకు వినతిపత్రం అందించి ప్లాస్టిక్ సమస్యను వారి దృష్టికి తీసుకుపోయారు తక్షణమే ప్లాస్టిక్ వాడకంపై గట్టి చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తెదేపా మైనార్టీ సంఘం నాయకులు షఫీ, సయ్యద్బాషా, షబ్బీర్, పీర్ బాషా, బషీర్ పాల్గొన్నారు.

## ప్రతి పోలింగ్ బూత్‌లో

# 1200 ఓట్లు మించి ఉండరాదు

**ఎన్నికల అధికారి రాఘవేంద్ర.**

**తంబళ్లపల్లె మార్చి 18 ప్రభాతవార్త ః**

నియోజకవర్గం లోని ఎన్నికల పోలింగ్ ఒక కేంద్రంలో 1200 ఓట్లు మించి ఉండరాదని ఎన్నికల ప్రధాన అధికారి స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర సూచించారు. మంగళవారం తాసిల్దార్ కార్యాలయంలో ఆరు మండలాల ఎన్నికల అధికారులు, రాజకీయ పార్టీల నాయకులతో అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్త ఓటర్లు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు. ఓటర్లు నమోదు నిష్పక్షపాతంగా జరగాలని సూచించారు. చనిపోయిన ఓటర్లను తొలగించి కొత్త ఓటర్ల నమోదు పారదర్శకంగా జరపాల్సి ఉందన్నారు. ఓటర్ల నమోదు కార్యక్రమంలో ఎలాంటి తప్పొప్పులు ఉన్న సవరించుకోవాలని కోరారు. ఎన్నికల నమోదు కార్యక్రమంలో రాజకీయ పార్టీల నాయకులు నిష్పక్షపాతంగా వ్యవహరించి సహకరించాలని సూచించారు. ఈ సందర్భంగా పలు రాజకీయ పార్టీల నాయకులు ఎన్నికల ప్రక్రియ లో భాగంగా ఓటర్ల నమోదు పై పలు సమస్యలను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో తంబళ్లపల్లె తాసిల్దార్ హరికుమార్, ఐదు మండలాల తాసిల్దార్లు, తంబళ్లపల్లె జనసేన పార్టీ ఇంచార్జ్ పోతుల సాయినాథ్, టిడిపి కురబలకోట మండల అధ్యక్షుడు సురేంద్ర, బిజెపి అధ్యక్షుడు రమణ, శంకర్ రెడ్డి,వైకాపా మండల అధ్యక్షుడు చౌడేశ్వర, మూడు పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



ఓటర్ల నమోదు పై సూచనలిస్తున్న ఎన్నికల ప్రధాన అధికారి.

## పశువైద్య శిబిరం

**సుండుపల్లి, మార్చి18, ప్రభాతవార్త:**



మండల పరిధిలో ని సొంతంవారిపల్లి గ్రామం లో వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ సహకారంతో పశు వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వై ఎస్ ఆర్ కడప జిల్లా ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి పశువైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. పల్లెల నుండి రైతులు పశువులు లను తీసుకు రావడం జరిగింది. ఈ శిబిరంలో 143 పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు,4 నెలల నుండి 8 నెలల వయసులో ఉన్న 25 దూడలకు బ్రూసెల్లోసిస్ వ్యాధి టీకాలు,47 పశువులకు గర్భకోష పరీక్షలు, 75 పశువులకు సాధారణ చికిత్సలుమరియు 160 పశువులకు బ్యుటాకక్స్ పిచికారి కార్యక్రమం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నమయ్య జిల్లా పశుసంవర్ధక శాఖ జిల్లా అధికారి డా. కె. గుణశేఖర పిళ్ళై రాయచోటి ఉపసంచాలకులు డా. డి.మాల కొండయ్య, సుండుపల్లి డా. విజయకుమార్, శివారెడ్డి శ్రీధర్ రెడ్డి, లోకేష్, డాక్టర్ రవికుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేసి పశువైద్య శిబిరాన్ని విజయవంతం చేయడం జరిగింది.

## ఏసి వితరణ

**పీలేరు మార్చి 18 ప్రభాతవార్త**



ఏసి, బీరువా వితరణ చేస్తున్న దాతలు

గ్రామపంచాయతీ కార్యాలయానికి తెలుగు దేశం పార్టీ రాష్ట్ర బిసి కార్యదర్శి పురం రామ్మూర్తి (ఏసి), తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పోలిశెట్టి సురేంద్ర( బీరువాను) మంగళవారం వితరణ చేశారు. ఈ సందర్భంగా దాతలు పురం రామ్మూర్తి, పోలిశెట్టి సురేంద్ర మాట్లాడుతూ మండు వేసవిని దృష్టిలో ఉంచుకుని ఈవో కార్యాలయంలో సౌకర్యార్థంగా ఏసి ని, కార్యాలయానికి సంబంధించి ముఖ్యమైన రికార్డ్స్ భద్రపరచుకోవడానికి బీరువా వితరణ చేశామని అన్నారు. పంచాయతీ ఈవో వై. గురు మోహన్ మాట్లాడుతూ నాయకులు, దాతలు కార్యాలయానికి ఏమి చేసినా అది ప్రజాసేవ కిందికే వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ మండల అధ్యక్షులు ఎన్. అమర్నాథ్ రెడ్డి, పీలేరు మండల తెలుగు యువత అధ్యక్షులు నల్లారి రియాజ్, ఏబీఎన్ రాజు, మనోహర. మాజీ ఉప సర్పంచ్ మహమ్మద్ పీర్, పంచాయతీ సిబ్బంది తదితులు పాల్గొన్నారు.

## ఆదరణ పథకంపై అవగాహన సదస్సు

**రామసముద్రం మార్చి18 ప్రభాతవార్త**



ఆదరణ పథకాన్ని అర్హులైన లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో భాను ప్రసాద్ అన్నారు. రామసముద్రం మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం 10:30కు జరిగే ఆదరణ పథకాలపై అవగాహన సమావేశానికి అన్ని కుల సంఘ నాయకులు హాజరుకావాలని ఎంపీడీఓ భానుప్రసాద్ తెలిపారు. ఎంపిడిఓ మాట్లాడుతూ వివిధ రకాలైన పనిముట్లుకు సంబంధించిన కంపెనీలు, బాండ్లు వాటి వివరాలను తెలియజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ భానుప్రసాద్ మండల కార్యాలయసిబ్బంది పాల్గొన్నారు.

## ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయండి

**రామసముద్రం మార్చి 18 ప్రభాతవార్త**



హౌసింగ్ లబ్ధిదారులకు ప్రభుత్వం ఆర్థికసాయం పెంచిన దృశ్య ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలని హౌసింగ్ ఏ ఈ రాజేశ్వరి కోరారు. ఇళ్ల నిర్మాణాలు వేగవంతం కోసం మండలకేంద్రం, మినికి, కురిజల, మాలేనత్తం, కాప్పల్లె, చెంబకూరు, రాగిమాకుల పల్లి, మూగవాడి, పంచాయతీలలో సర్పంచుల అధ్యక్షతన హౌసింగ్ గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ ఇళ్ల లబ్ధిదారులకు ఇదివరకు 1.8లక్షలు ఇస్తుండగా ఇప్పుడు అదనంగా బీసీ లకు 50,000 రూపాయలు, ఎస్సీఎస్టీలకు 75000 సహాయం అందిస్తుందని, సదవకాశాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ గ్రామసభలకు ఆయా గ్రామ సర్పంచులు, ప్రభుత్వ అధికారులు ఎస్ఏ గఫూర్, పంచాయతీ కార్యదర్సులు, సిబ్బంది, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మహిళల భద్రతకు భరోసాగా శక్తి మొబైల్ యాప్‌డౌన్ లోడ్ చేసుకోండి ఎస్సైరవికుమార్

**రామసముద్రం మార్చి 18 ప్రభాతవార్త**

ప్రభుత్వం ప్రత్యేకంగా రూపొందించిన శక్తి (ఎస్.ఓ.ఎస్) మొబైల్ యాప్‌ను ప్రతి మహిళ, యువత తన మొబైల్ ఫోనులో డౌన్‌లోడ్ చేసుకొని తప్పనిసరిగా రిజిస్ట్రేషను చేసుకోవాలని స్థానిక ఎస్సై రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో ఎస్సై మాట్లాడుతూ మహిళల మొబైల్ ఫోనులో శక్తి యాప్ నిక్షిప్తమై ఉంటే ఆపద సమయాల్లో పోలీసుల సహాయంను సులువుగా రక్షణ పొందవచ్చునన్నారు.

## ఆర్టీసీ బస్సు కారు డీ

**ఒకరు మృతి మరొకరికి తీవ్రగాయాలు**

**కురబలకోట, మార్చి 18 ప్రభాతవార్త**

మండలంలో మధ్యాహ్నం వారిపల్లె వద్ద రోడ్డు ప్రమాదంలో కడపనుండి బెంగుళూరుకు వెళ్తూ ఆర్టీసీ బస్ ను డి కొన్న ప్రమాదంలో కార్ డ్రైవర్ కడపకు చెందిన జహీర్ (26) అక్కడికక్కడే మృతి చెందారు. సమీర్ కు తీవ్రగాయాలు అయ్యాయి. ముదివేడు పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## మిట్స్ జాతీయ ఐపి యాత్రలో స్టాల్స్ ఆహ్వానం

**కురబలకోట, మార్చి 18 ప్రభాతవార్త :**



మిట్స్‌లో ఉచిత స్టాల్స్ ఏర్పాటుకు ఆహ్వానం

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మేథోసంపత్తి ఆవిష్కరణ భవిష్యత్తుపై రెండురోజులు పాటు వర్కషాపులు నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ యువరాజ్ తెలిపారు. కళాశాలలో ని మేతోసంపత్ నిర్వహిస్తారని ఆయన తెలిపారు. ఈ నెల 20, 21న కళాశాల ఆవరణంలో ఈ వర్క్‌షాపు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నూతన ఆవిష్కరణలు ప్రోత్సహించడం, సృజనాత్మక రచనలను రచించడం, సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు స్టార్టరప్‌లు, పరిశోధకులు, మరియు పరిశ్రమల నిపుణులను శక్తివంతం చేయడమే లక్ష్యంగా ఈ వర్క్‌షాపులు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ వర్క్‌షాపుల్లో బౌగోళిక సూచికలు, కాపీరైట్లు, పెటంట్లతో సహా హక్కుల యొక్క కీలకమైన అంశాలను ఈ వర్క్‌షాపులో నిపుణులు వివరిస్తారని ఆయన తెలిపారు. రెండు రోజులు పాటు స్టాల్స్‌ను ఉచితంగా అందజేయనున్నట్లు స్టార్టరప్ రంగంలో నూతన ఆవిష్కరణలను ప్రదర్శించవచ్చునని ఆయన తెలిపారు. స్టాల్స్ కొరకు 8712655134, 8712655132సంప్రదించాలని ఆయన కోరారు.

## 35 గ్రాములు బంగారు గొలుసు చోరీ

**సుండుపల్లి, మార్చి 18, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని ముదుంపాడు గ్రామంలోని పించాలోని అమ్మణ్ణెమ్మ ఈ నెల 8 వ తారీఖున మనమన్ని చూసేందుకు బెంగళూరు కు పోయి నిన్నటి దినము తిరిగి తన స్వగ్రామము పించా లోని ఇంటికి పోయి చూడగా ఇంటికి ఉన్న కిటికీ తొలగించి ఉండగా తలుపు తెరిచి చూడగా బీరువా తాళాలు పగలగొట్టి 35 గ్రాముల బంగారు గొలుసు తీసుకెళ్లి నట్లు సుండుపల్లి పోలీసులకు పిర్యాదు చేసిందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ ఐ ముత్యాల శ్రీనివాసులు తెలియజేసారు.

# లైంగిక నేరాల నుండి రక్షణ కల్పించేందుకే ఫోక్స్ చట్టం

**ఒంటిమిట్ట మార్చి 18 ప్రభాతవార్త**

లైంగిక నేరాల నుండి రక్షణ కల్పించేందుకే ఫోక్స్ చట్టం ఉద్దేశింపబడిందని సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ ఎస్ బాబా ఫక్రుద్దీన్ పేర్కొన్నారు మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలోని సమావేశ హాలులో రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాను సారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు జి శ్రీదేవి సూచనల మేరకు ఫోక్స్ చట్టం మొదల గు అంశాలపై సెన్సిటైజేషన్ మరియు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ చట్టం పిల్లలపై లైంగిక వేధింపులు, లైంగిక నేరాల నుండి రక్షణ కల్పించేందుకు, మరియు బాధితులకు మద్దతు ఇచ్చే వ్యవస్థను, నేరస్థులను పట్టుకోవడానికి మెరుగైన పద్ధతులను నిర్దేశిస్తుంది, 2012లో ఈ చట్టం ఆమోదించబడింది, ఎందుకంటే పిల్లలపై లైంగిక నేరాల సమస్యను సమగ్రంగా పరిష్కరించడానికి ఇది అవసరం అని ప్రభుత్వం భావించింది. ఈ చట్టం ప్రకారం, లైంగిక నేరాలకు పాల్పడే వారికి కఠినమైన శిక్షలు, తీవ్రమైన లైంగిక వేధింపుల కేసుల్లో మంణశిక్ష, జరిమానాలు మరియు జైలుశిక్ష విధించవచ్చు. లైంగిక వేధింపులు మరియు అశ్లీలత వంటి నేరాల నుండి పిల్లలను రక్షించడానికి బలమైన చట్టపరమైన ఫ్రేమ్‌వర్క్‌ను అందించడానికి ఈ చట్టం రూపొందించబడింది. పోక్సో ఈబాక్స్:ఫిర్యాదులను నమోదు చేయడానికి జాతీయ బాలల హక్కుల రక్షణ కమిషన్ (NCPCR) యొక్క అధికారిక పోర్టల్ లో "POSCO e-Box" బటన్ ఉంది సద్వినియోగం చేసుకోగలరు, చైల్డ్ లైన్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 మొదలగు అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శ్రీమతి శాంత, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి మనోహర్, ఒంటిమిట్ట మండలం మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి కె ఆర్ ఎం ప్రసాద్, డిస్టిక్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్, అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ నిత్యానంద రాజు, ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ టి బాబు, ఒంటిమిట్ట సబ్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, అసిస్టెంట్ డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి, మహిళా పోలీసులు, అంగన్వాడీ వర్కర్లు, ఆశా వర్కర్లు, పారా లీగల్ వాలంటరీలు, బాలరాజు శివరాజు. శ్రీదేవి. లీలావతి. ప్రతాప్ రెడ్డి కృష్ణయ్య పానల్ న్యాయవాదులు రామదాసు, ఎన్జీవోలు, మహిళలు మరియు ప్రజలు పాల్గొన్నారు.




# కన్నుల పండువగా వసంతోత్సవం





**బద్వేలు అర్బన్, మార్చి18 (ప్రభాతవార్త) :**

బద్వేలు మండల పరిధిలోని లక్ష్మిపాళెంలో వెలసిన శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో బాగంగా మంగళవారం పగలు తీర్థవాసి వసంతోత్సవం కార్యక్రమం నిర్వహించారు. అలాగే తెల్లవారుజామునుంచే వేద పండితులు మంత్రోచ్చారణల మద్య స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. స్వామివారి బ్రహ్మోత్సవాల సందర్భంగా బద్వేలు పట్టణ పరిసర ప్రాంతాలవారు విశేష సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. భక్తులకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా దేవాదాయ కార్యనిర్వహణాదికారి రామలింగారెడ్డి, ఆలయ ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ చాటకొండు సత్యసంజీవకుమార్, ధర్మకర్తలు భూపాళం రాఘవేంద్ర, కర్ణమడకల బీనా, నల్లి వీరమ్మ, సంపతి వెంకటసుబ్బయ్య, అనగొంది ఓబులేసు, ఒంటె చిన్న పీరయ్య, నాగయ్యగారి సిద్దమ్మ, మజ్జారి లక్షుమ్మ, మరియు గ్రామస్థులు భక్తులకు స్వామి వారికి ప్రసాదాలు అందజేశారు. అనంతరం రాత్రి ధ్వజారోహనముపై స్వామి వారు భక్తులకు దర్శనమిచ్చారు. స్వామి వారికిఅడుగడుగునా మంచినీరు వారు పోసి తమభక్తిని చాటుకున్నారు ప్రత్యేక ఉభయదాతలుగా కీ.శే. మునగా శేషచలమయ్య కుటుంబం, శింగరయ్య వారి కుటుంబం దేవస్థానం వారిచే ప్రత్యేకంగా పూజలు నిర్వహించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు.

# వైయస్సార్ జిల్లాను వైయస్సార్ కడప జిల్లాగా మార్చడం హర్షనీయం

**తెదేపా నాయకులు సోమల త్రివిక్రమ్ రెడ్డి**

**ఖాజీపేట, మార్చి 18, ప్రభాతవార్త:**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మన వైయస్సార్ జిల్లా పేరులో కడప అనే పదాన్ని పునరుద్ధరించి జిల్లా పేరును "వైఎస్సార్ కడప" జిల్లాగా మార్పు చేయాలి అని నిర్ణయం తీసుకోవడం శుభపరిణామం అని ఖాజీపేట మండల తెలుగుదేవం పార్టీ యువ నాయకులు సోమల త్రివిక్రమ్ రెడ్డి పేర్కొన్నారు. ఖాజీపేటలో విలేకరుల సమావేశంలో త్రివిక్రమ్ రెడ్డి మాట్లాడుతూ కడప అంటే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి తొలగి గడప అని శతాబ్దాల చరిత్ర కలిగిన కడపని జిల్లా పేరులో పునరుద్ధరణ చేసిన గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకి, మంత్రి వర్యులు సత్యకుమార్ యాదవ్‌కి, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్‌లకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే శాసనసభ్యులు పుట్టా సుధాకర్ యాదవ్ సారధ్యంలో మైదుకూరు నియోజికవర్గం ప్రగతి పథంలో పరుగులు తీస్తోందని అందుకోసం ఎమ్మెల్యే అహర్నిశలూ కృషి చేస్తున్నారనీ ముఖ్యంగ వ్యవసాయ, విద్య, వైద్య రంగాల్లో మైదుకూరు నియోజకవర్గం దూసుకుపోతుందని తెలిపారు. పాడి పరిశ్రమ ప్రధాన జీవనాధారమైన మైదుకూరు నియోజికవర్గానికి తాగు, సాగు నీరు తెచ్చి, మైదుకూరు నియోజికవర్గాన్ని మరో కోనసీమ చేసేందుకు ఆయన పడుతున్న తపన నియోజకవర్గం ఏర్పడ్డ నాటి నుండి మరే ఇతర ప్రజాప్రతినిధుల్లో చూడలేదని పేర్కొన్నారు. ముఖ్యంగా చాపాడు, దువ్వూరు, మైదుకూరు, ఖాజీపేట మండలాల్లో కేసీ ఆయకట్టును సస్యశ్యామలం చేసేందుకు బ్రహ్మంసాగర్‌కు నింపేందుకు కృషి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా గ్రామీణ విద్యార్థులను దృష్టిలో ఉంచుకొని జిల్లాకు ఒకటి చొప్పున ఉండే జవహర్ నవోదయ పాఠశాలను మన మైదుకూరు నియోజికవర్గానికి తెప్పించేందుకు ఆయన చూపుతున్న కృషి ఎనలేనిదన్నారు. అంతేకాకుండా వైద్య పరంగా మైదుకూరు ప్రభుత్వాసుపత్రిలో పోస్టుమార్టం గది, అవుట్ పోస్ట్ పోలీస్‌స్టేషన్, దయాలసీస్ సెంటర్ తదితర సౌకర్యాల కోసం ఆయన ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఇలా ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ మైదుకూరు నియోజకవర్గ అభివృద్ధికి కంకణ బద్ధులై, నిబద్ధతతో పనిచేస్తూ మైదుకూరును ప్రగతి బాటలో పయనింపచేస్తున్నారనీ ఆయనకి మనం కృతజ్ఞతలు తెలుపుకుంటూ ఎల్లవేళలా ఆయనకి సహాయ సహకార అండదండలని అందివ్వాలని పిలుపునిచ్చారు.



# క్షయ వ్యాధి గ్రస్తులను ఆదరిద్దాం



**లక్కిరెడ్డిపల్లె; మార్చి 18 ప్రభాత వార్త**

క్షయవ్యాధిగస్తులను వెలివేయకుండా వారిని ఆదరించాలని క్షయవ్యాధి నివారణ సూపర్వేజర్ హరి పేర్కొన్నారు. క్షయ వ్యాధి వారోత్సవాలల్లో భాగంగా మంగళవారం బి ఎర్రగుడిలో క్షయవ్యాధిపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయవ్యాధి గ్రస్తుడు తుమ్మిన, దగ్గిన గాలినుంచి ఈ వ్యాధి వ్యాప్తి చెందుతున్నారు రెడు,మూడు వారాల నుంచి విడవకుండా జ్వరం, దగ్గు,జలుబ తలనొప్పి ఇలాంటి లక్షయనాలు ఉన్నవారికి వ్యాధినిరోదక శక్తి తగ్గి క్షయవ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయన్నారు.వెంటే ప్రభుత్వ అసుపత్రికి వెల్లి గల్లపరిక్ష,రక పరిలోలు చేయాంచాలన్నారు. క్షయ వ్యాధి నిర్ధారణ అయితే ప్రభుత్వం 6 నెలలకు సంబందించిన మందులు ఉచితంగా అందిస్తుందన్నారు.అంతేకాకుండా క్షయ వ్యాధి గ్రస్తులు ఆరోగ్యాంగా ఉండేందుకు ప్రభుత్వం ప్రతి నెల పౌష్టిక ఆహారం కొరకు వెయ్యి రూపాయలు ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశకార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# రోడ్డుకు అడ్డంగా దుకాణాల సామగ్రి అన్‌లోడింగ్

**- ట్రాఫిక్ అంతరాయంతో ఇబ్బందులు**

**జమ్మలమడుగు, మార్చి 18, ప్రభాతవార్త:**




పట్టణంలోని కూరగాయల మార్కెట్‌వీధిలో మణికంఠ కట్ పీస్ సెంటర్, భగవాన్ కట్ పీస్, అర్చన డ్రెస్సెస్, పవన్ కట్‌పీస్ సెంటర్ తదితర దుకాణాల యజమానులు బట్టల బస్తాలను రోడ్డుకు అడ్డంగా అన్‌లోడింగ్ చేసుకున్నారు. అంతే కాకుండా ఆ సమయంలో ఆటోలలో ఇప్పటి వరకు అన్‌లోడింగ్ చేసుకుంటునే ఉన్నారు. దీంతో మార్కెట్ రహదారిలో ఇరువైపులా వచ్చే వాహనదారులకు, ప్రజలకు, ద్విచక్ర వాహనదారులు తీవ్ర అంతరాయం కలుగుతోంది. ఈ విషయంపై బట్టల దుకాణాలను ప్రశ్నిస్తే దుకాణాల ముందు మేము ఏమైనా చేస్తాం మీరు ఎవరు అడిగేందుకు అని అడ్డగోలుగా సమాధానం ఇస్తున్నారు. ఇది మంగళవారం సమస్య కాదని.. ప్రతి రోజు ఈ బట్టల దుకాణాల ముందు ట్రాఫిక్ సమస్య అన్‌లోడింగ్ సమ్య జరుగుతూనే ఉంది. ఈ విషయంపై పోలీసు అధికారులు మున్సిపల్ కమిషనర్ వెంకటరామిరెడ్డి స్పందించి వవెంటనే వారిపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు బట్టల దుకాణాల ముందు గంటల కొద్ది ఆటోలు నిలిపి మూటు, బస్తాలను అన్‌లోడింగ్ చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# ప్రారంభమైన రంగనాయకుల స్వామి ఉత్సవాలు

**చిట్వేలి, మార్చి 18, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని నగిరిపాడు గ్రామంలో వెలసి ఉన్న ప్రముఖ పుణ్యక్షేత్రమైన రంగనాయకుల స్వామి ఉత్సవాలు సోమవారం నుంచి ఘనంగా ప్రారంభించారు. మార్చి నెల 27వ తేదీ వరకు పది రోజులు పాటు ప్రతిరోజు ప్రత్యేక పూజలు, అన్నదానాలు, పౌరాణిక నాటకాలు విశేషతను సంతరించుకొనున్నాయి. మంగళవారం పెద్దూరు గ్రామస్తులుచే అన్నదానం పౌరాణిక నాటకం ప్రదర్శించారు. 19న వెంకటరాజు పల్లి గ్రామస్తులు బాలనాగమ్మ పౌరాణిక నాటకం ప్రదర్శించనున్నారు. 20వ తేదీన ఎగువపల్లి గ్రామస్తులుచే సాంస్కృతిక కార్యక్రమాలు అన్నదాన కార్యక్రమం ఉంటాయన్నారు. 21వ తేదీన రంగనాయకుల స్వామి అగ్ని ప్రవేశం రోజున బ్రహ్మంగారి రచించిన కాలజ్ఞాన కాల పత్ర గ్రంథాలు ప్రదర్శిస్తారు. అదే రోజు స్వామివారి పాదుకులు, యోగ దండం, రుద్రాక్ష మాల, ఆర్ఘఖడ్గం,దేరుకోమటి, తక్కెడు పుల్లలు ప్రదర్శిస్తారు. అదేరోజు రాత్రి ఎగుపల్లి గ్రామానికి చెందిన మాచిన నరసయ్య నాయుడు కుటుంబ సభ్యులచే స్వామివారికి మండల పూజ, అన్నదానం పౌరాణిక నాటకాలు ఉంటాయన్నారు. 22న కాకర్లవారిపల్లి గ్రామచే చెక్కభజన కోలాటం 23న జట్టువారి పల్లి గ్రామస్తులు ఆర్కెస్ట్రా 24న మల్లంపల్లి గ్రామస్తులు పౌరాణిక నాటకం 25న కుమ్మరపల్లి 26 నగిరిపాడు గ్రామస్తులు నాటక ప్రదర్శనలు ఉంటాయన్నారు 27 చివరి రోజున బ్రహ్మంగారి జీవిత చరిత్ర నాటకం అత్యంత వైభవంగా ప్రదర్శిస్తారని ప్రతిరోజు అన్నదానం పూజలు ఉంటాయని భక్తులంతా తరలిరావాలని ఆలయ కమిటీ ఛైర్మన్ పోలిన నాగేశ్వరరావు, వైస్ ఛైర్మన్ శంకరయ్య, ఉపాధ్యక్షులు బచ్చు ఈశ్వరయ్య, ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య నాయుడులు తెలియపరిచారు.



# మంత్రి మండిపల్లె సోదరులు జన్మదిన సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

**లక్కిరెడ్డిపల్లె, మార్చి 18, ప్రభాత వార్త**

మంత్రి మండి పల్లె రామ్ ప్రసాద్ రెడ్డి, లక్ష్మి ప్రసాద్ రెడ్డిల జన్మదిన సందర్భంగా లక్కిరెడ్డిపల్లె తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుదవారం మెగా రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల యువజన నాయకుడు యనమల మధన్ మోహన్ తెలిపారు. మంగళవారం పార్టీ కార్యాలయం ఆవరణంలో ఏర్పాట్లు ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండి పల్లె బ్రదర్స్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని మండల టిడిపి కార్యకర్తలు, మండిపల్లె అబిమానులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని ఆయన పిలుపు అ నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువగళం నాయకులు ఆరీఫ్ ( పెద్దపల్లి) ,రాజంపేట డాక్టర్ల సెల్ ప్రధాన కార్యదర్శి షఫీనాయక్, జేకే రెడ్డి, సయ్యద్ ముక్సుద్, ఆర్కి జడల హేమంత్, ముక్తార్అహ్మద్ బండపల్లి రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లును పరిశీలిస్తున్న మదన్మోహన్ టిడిపి నాయకులు

# రీ సర్వే కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ



రైతులతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్

**వాల్మీకిపురం మార్చి 18 ప్రభాతవార్త :**

మండలంలోని బూడిదవేడులో జరుగుతున్న రీసర్వే ప్రక్రియను మంగళవారం జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతులతో మాట్లాడి రీసర్వే సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. రైతులతో ముఖాముఖిగా మాట్లాడుతూ మీకు ఉన్న శ్రీ విస్తీర్ణం ఎంత, సర్వే చేసిన కొలతలు సరిపోతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ రెవెన్యూ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ రీసర్వే ప్రక్రియను వేగవంతం చేయాలని, ప్రభుత్వ భూములు, అసైన్డ్ భూములు, పట్టా భూములు తదితరాలను పక్కాగా సర్వే చేయాలని సూచించారు ఏరోజుకారోజు వెక్టరైజేషన్ పూర్తిచేయాలని రెవెన్యూ సిబ్బందిని కలెక్టర్ ఆదేశించారు. గ్రామంలో 2028 ఎకరాల భూములు ఉన్నాయని, జనవరి 20వ తేదిన సర్వే ప్రక్రియ ప్రారంభించామని, ఇందుకోసం మూడు రెవెన్యూ టీంలను నియమించామని, ఇప్పటివరకు వేయి ఎకరాల భూమిని రీసర్వే చేసి ప్రక్రియను పూర్తి చేశామని తహసీల్దార్ సామిలేటి, కలెక్టర్ కు వివరించారు ఈ కార్యక్రమంలో సర్వేయర్ పూర్ణచంద్ర, వీఆర్వోలు, వీఆర్ఎలు, టీఆర్ఎస్లు, రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా శయనోత్సవం

**రామసముద్రం మార్చి18 ప్రభాతవార్త**



మండల కేంద్రంలో దిగువపేటలోని అతిపురాతన శ్రీ చంద్ర శేఖర స్వామి ఆలయం లో బ్రహ్మోత్సవాలు భాగంగా మంగళవారం రాత్రి శయనోత్సవం ఆలయ అర్చకులు బాలస్వామి, రవి స్వామి సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. స్వామివారికి ఉదయాన్నే అభిషేకాలు అర్చనలు నిర్వహించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.స్వామి వారిని అధిక సంఖ్యలో భక్తుల దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు బాలస్వామి, రవి స్వామి భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బందికి వేలి ముద్ర పరికరాలు పంపిణీ

**దువ్వూరు, మార్చి 18, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని 15గ్రామ సచివాలయాల్లో పనిచేస్తున్న సిబ్బందికి మంగళవారం ప్రభుత్వం అందజేసిన వేలి ముద్ర పరికరాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ మాట్లాడుతూ గతంలో ఉన్న వేలి ముద్ర పరికరాలు సక్రమంగా పనిచేయకపోవడం, వివిధ రకాల సమస్యలు రావడంతో వాటిని పక్కన పెట్టి ప్రభుత్వం నుండి కొత్తగా పరికరాలు రావడంతో అందజేస్తున్నట్లు తెలిపారు. మండలంలో సుమారు 120 మంది సిబ్బందికి అందజేస్తున్నట్లు పేర్కొన్నారు. పింఛన్ల పంపిణీలోనూ అలాగే వివిధ రకాల సర్వేలకు గాను ఇవి ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

# లబ్దిదారులకు అదనపు ఆర్థిక సహాయం

**దువ్వూరు, మార్చి 18, ప్రభాతవార్త:**

ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం కింద అసంపూర్తిగా నిలిచిపోయిన గృహ నిర్మాణాలను వేగవంతం చేసేందుకు గాను ఎస్సీ, ఎస్టీ, బీసీ లబ్దిదారులకు ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తుందని ఎంపీడీఓ రామకృష్ణ తెలిపారు. ఎస్సీ, బీసీలకు 50వేలు, ఎస్టీలకు 75వేల రూపాయలు ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ పథకం కింద మంజూరై నిర్మాణంలో ఉన్న ఇళ్లకు గ్రామ మరియు వార్డు సచివాలయ సిబ్బంది, గృహ నిర్మాణ ఇంజనీరింగ్ సిబ్బంది ఈ నెల 15 నుండి 23వ తేది వరకు ఇళ్ల నిర్మాణాల వద్దకు వెళ్లి యాప్ ద్వారా ఫోటోలు తీసి హౌసింగ్ కార్యాలయంలో అందజేస్తారన్నారు. వీటిని సిబ్బంది 20వ తేది నుండి ఎఫ్‌టీఓ జనరేట్ చేసి లబ్దిదారులకు లబ్ది చేకూరుతుందని అన్నారు. దీంతో గృహనిర్మాణ లబ్దిదారులకు ప్రయోజనం కలుగుతుందని, దీనిని పక్కా గృహాలు నిర్మించుకునే లబ్దిదారులు వినియోగించుకోవాలని తెలిపారు.

# మత్తు పదార్థాలకు దూరంగా మెలగాలి




**వేంపల్లె : మార్చి 18, ప్రభాతవార్త:**

భవిష్యత్తును నాశనం చేసే మత్తు పదార్థాల నుంచి యువత దూరంగా మెలుగాలని ట్రిపుల్ ఐటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.జె.దీప్తి అన్నారు. మంగళవారం ఆర్కేవ్యాలీ ట్రిపుల్ ఐటీలో సే నో టూ డ్రగ్స్ పై అవగాహన ర్యాలీతో పాటు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నేటి యువత అనేక ఒత్తిడిలకు గురవుతున్నారని, వీరిలో మానసిక స్థిరత్వాన్ని పెంపొందించేందుకు, మత్తు పదార్థాల వాడకాన్ని తగ్గించేందుకు అవగాహన కార్యక్రమాలు అవసరమన్నారు. అలాగే ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణిలు డా.రత్నకుమారి, సుస్మీతలు మాట్లాడుతూ అడిక్షన్ కిల్స్ అవర్నేష్ హీల్స్ అంశంపై అవగాహన, వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. సమాజం ఆరోగ్యంగా ఉండాలంటే మత్తు పదార్థాలను పూర్తిగా నిరోధించాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. యువతలో దీనిపై అవగాహన పెంచి, వీరి భవిష్యత్తును వెలుగులోకి తీసుకురావడమే ప్రధాన లక్ష్యమన్నారు. అవగాహన కార్యక్రమం నిర్వహించడం పట్ల డైరెక్టర్ కుమారస్వామి గుప్తా, పరిపాలనాధికారి రవి కుమార్ లు అభినందించారు. ఈ కార్యక్రమంలో ట్రిపుల్ ఐటీ అధ్యాపకులు, అధికారులు పాల్గొన్నారు.

# నేటి నుండి ఆధార్ క్యాంపులు

**బద్వేల్ అర్బన్, మార్చి 18 ప్రభాతవార్త**



బుధవారం నుంచి ఈ నెల 22 వరకు మరియు 25 నుండి 28 వ తేది వరకు సచివాలయాల్లో ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ నరసింహ రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని గాంధీనగర్, మడకల వారి పల్లె, పూసలవాడ, కోట వీధి ,గుంతపల్లె లలోఆధార్ క్యాంపులు నిర్వహించనున్నారని,05 సం.రాల వయస్సు గల పిల్లలకు కొత్త ఆధార్ నమోదు, మరియు ఆధార్ తీసుకుని పదేళ్లు దాటిన వారికి బయోమెట్రిక్ అప్డేట్, అడ్రస్ మార్పులు, వయస్సు, పేరు మార్పు మరియు ఫోన్ నెంబర్ మార్పు వంటి సేవలను ఈ మొబైల్ క్యాంపులలో అందిస్తున్నారన్నారు. కావున పట్టణ ప్రజలు ఈ ఆధార్ సేవ క్యాంపులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# ఆర్మీ నియామకాలలో అగ్ని వీర్ ఉన్నతమైనది



**బద్వేలు అర్బన్, మార్చి 18 ,ప్రభాతవార్త**

దేశానికి సేవ చేసుకునే అదృష్టాన్ని ఎవరు వదులుకోవద్దని, ఆర్మీ నియామకాలలో అగ్ని వీర్ ఉన్నతమైన స్థానమని గుంటూరు అసిస్టెంట్ ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీసర్ సుబేదార్ డి. ఆర్. పాండ అన్నారు. శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జరిగిన అగ్ని వీర్ నియామకాలపై అవగాహన సదస్సులో ఆయన పాల్గొని విద్యార్థులందరికీ అవగాహన కల్పించారు. అగ్ని వీర్ నియామకానికి ఎలాంటి అర్హతలు ఉండాలి, ఏ విధంగా దరఖాస్తు చేసుకోవాలి, ఎలా ఉద్యోగాన్ని సంపాదించాలి అన్న విషయాలపై విద్యార్థులకు వివరణ ఇచ్చారు. అంది వచ్చిన అవకాశాలని సద్వినియోగం చేసుకొని దేశ సేవలో భాగస్తులు కావాలని గుంటూరు ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీసర్ హవిల్దార్ హెచ్. ఎన్. ఎస్. యాదవ్ కోరారు. కళాశాల విద్యార్థులు ఆర్మీ సెలక్షన్లపై ఉత్సాహంగా ఉండడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల పరిపాలన అధికారి రాచపూడి వెంకట సాయి కృష్ణ, బాల ఓబులేష్, డాక్టర్ అశోక్ ,కబీర్, అధ్యాపకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిం సోదరులకు ఇస్తార్ విందు

**పీలేరు మార్చి 18 ప్రభాతవార్త :**



ఇఫ్తార్ విందులో పాల్గొన్న డ్రైవర్లు

రంజాన్ మాసంలో కార్పెంటర్ అసోసియేషన్ వాళ్లు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బహుజన బిల్డింగ్ యూనియన్ బిస్మిల్లా వెల్డర్ యూనియన్ మరియు బిస్మిల్లా ఆటో యూనియన్ పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల అధ్యక్షుడు రెడ్డి బాబు కార్యదర్శి అంబికాపతి ఆచారి కోశాధికారి శంకరాచార్య గౌరవ సలహాదారుడు వేణు ఆచారి గౌరవ అధ్యక్షుడు మహబూబ్ బాషా ఫారుక్ భాషా మోదిన్ భాష గౌస్ పీర్ కమల్ భాష మునిరాజు షేక్ సుభాన్ భాష ఆటో మీద షేక్ అబిదుల్ల కార్పెంగ్ రమేష్ సురేష్ ఆచారి శివాచారి కృష్ణమాచారి గంగాధర్ మధు గణపతి ఆచారి పాల్గొనడం జరిగింది.







